విలేకరులు కావలెను

పెన్ సత్తా తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్ అన్ని జిల్లా లకి పెన్ సత్తా దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇంచార్జ్ లు, మండల రిపోర్టర్లు కావలెను. వార్తలు పెట్టే వారికే ప్రాధాన్యత.

ఫోన్ నెం : 9885315759



RNI:APTEL/2023/87729

ప్రశ్నించడం అందరి హక్కు...

# పెన్ సత్తా

PEN SATTA Telugu Daily

సంపుటి : 4 | సంచిక :65 | ఎడిటర్ : చింతమనేని అనిల్ కుమార్ | మంగళవారం 28 జూలై 2026 | పేజీలు : 08 | వెల : 03

Published from Vishakapatnam Circulated by Vijayawada, Ongole, Chittoor, Kadapa, Tirupati. Nandyal, Hyderabad, Ananthapur, Kurnool




## ప్రభుత్వ బడి నుంచి మిషన్ 'శక్తిశాట్'కు ఎంపిక



- విద్యార్థిని జెస్సీకి మంత్రి లోకేశ్ అభినందనలు
- గ్లోబల్ లూనార్ మిషన్ 'శక్తిశాట్'కు ఎంపికైన విద్యార్థిని జెస్సీ
- మంత్రి నారా లోకేశ్‌ను కలిసి అభినందనలు అందుకున్న వైనం
- జెస్సీ భవిష్యత్ ప్రయత్నాలకు పూర్తి మద్దతు ఇస్తామని భరోసా
- ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ ఈ ఘనత సాధించిన తూర్పుగోదావరి విద్యార్థిని
- రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచావంటూ జెస్సీని కొనియాడిన మంత్రి

**అమరావతి**

ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ అసాధారణ ప్రతిభతో ప్రపంచ వేదికపైకి అడుగుపెట్టిన ఆంధ్రప్రదేశ్ విద్యార్థినికి రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలిచింది. ప్రపంచంలోనే తొలి ఆల్-గర్ల్స్ గ్లోబల్ లూనార్ క్యూబ్‌శాట్ 'మిషన్ శక్తిశాట్'కు ఎంపికైన తూర్పుగోదావరి జిల్లా ధవళేశ్వరం విద్యార్థిని కందుల జెస్సీ, సోమవారం ఉండవల్లిలో రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌ను కలిసింది. ఈ సందర్భంగా జెస్సీని ప్రత్యేకంగా అభినందించిన మంత్రి, ఆమె భవిష్యత్ ప్రయత్నాలకు ప్రభుత్వం అన్ని విధాలుగా మద్దతుగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. ధవళేశ్వరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో వివరాలు 2లో..



## యాంటీ-పేపర్ లీక్ బిల్లుపై మంగళవారమే చర్చ

- అధికార, విపక్షాల మధ్య కుదిరిన సయోధ్య!
- జూలై 28న యాంటీ పేపర్ లీక్ బిల్లుపై లోక్‌సభలో చర్చ
- పేపర్ లీకేజీలు, పరీక్షల అక్రమాలపై ఉక్కుపాదం మోపేలా చట్టంలో కీలక సవరణలు
- విపక్షాలు నిరసన కొనసాగించడం వల్ల చర్చ సాధ్యపడలేదు

# పనితీరు మారాలి

- ఉద్యోగులకు సీఎం చంద్రబాబు సూచన
- ఎల్‌నినో ప్రభావంపై రైతులకు అవగాహన కల్పించాలి
- ఆర్టీజీఎస్ సమీక్షలో సీఎం చంద్రబాబు



**అమరావతి**

ఎల్‌నినో ప్రభావంపై రైతుల్లో అవగాహన కల్పించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించారు. రాష్ట్ర సచివాలయంలో సోమవారం ఆర్టీజీఎస్ కేంద్రం నుంచి వివిధ శాఖల పనితీరుపై సీఎం చర్చించారు. ఈ ఏడాది అంతటా ఎల్ నినో ప్రభావం చాలా ఎక్కువగా ఉంటుందని అంచనాలు వస్తున్న నేపథ్యంలో ఇప్పటికే తీసుకున్న చర్యలతో పాటు... రైతుల్లో మరింత అవగాహన కల్పించాలని సీఎం ఆదేశించారు. ఎల్ నినో ప్రభావం వల్ల ఉత్పన్నమయ్యే పరిణామాలను రైతులకు వివరించడంతోపాటు.. ప్రత్యామ్నాయ పంటలు వివరాలు 2లో..



## భారత కరెన్సీపై పదేళ్ల ఆంక్షలకు తెర

- రూ. 500 నోట్లకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన నేపాల్
- భారత కరెన్సీపై ఆంక్షలు సడలించిన నేపాల్
- రూ. 200, రూ. 500 నోట్ల వినియోగానికి అనుమతి

# ప్రజల వద్దకే ప్రజాప్రతినిధులు



- పండగలా 'ఇంటింటికీ తెలుగుదేశం' కార్యక్రమం
- రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమైన 'ఇంటింటికీ తెలుగుదేశం' కార్యక్రమం
- ప్రచారంలో పాల్గొన్న మంత్రులు, ఎమ్మెల్యేలు
- అభివృద్ధి, సంక్షేమానికి సంబంధించి కరపత్రాల పంపిణీ
- కూటమి విజయాలు తెలియచేస్తున్న నేతలు

**అమరావతి**

కేబినెట్ మినిస్టర్ నుంచి క్యాడర్ వరకు. ఎమ్మెల్యే నుంచి సాధారణ కార్యకర్త వరకు. ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా నాయకులు ప్రజల్లోకి వస్తున్నారు. చంద్రబాబు విజనరీతో చేస్తున్న అభివృద్ధి, పేదల బతుకులు మార్చేందుకు అందిస్తున్న సంక్షేమాన్ని పూస గుచ్చినట్లు వివరిస్తూ కరపత్రాలు అందజేస్తున్నారు. రెండేళ్ల పాలనలో సాధించిన విజయాలు చెబుతూనే, ఇంకా తీర్చాల్సిన సమస్యల గురించి ఆరా తీస్తున్నారు. కూటమి వివరాలు 2లో..



## అంగన్‌వాడీల బలోపేతానికి మరో అడుగు

- ఇక సీనియర్ సిటిజన్లు, విశ్రాంత మహిళా ఉద్యోగుల సేవలు
- అంగన్‌వాడీల్లో వినూత్న కార్యక్రమం
- ఈ కార్యక్రమం ద్వారా పిల్లల్లో మానసిక వికాసం, నైతిక విలువలు, సామాజిక అవగాహన పెంపొందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

ఆకివీడు రామాలయానికి

## సుప్రీంకోర్టు గ్రీన్‌సిగ్నల్



- ఆకివీడు రామాలయానికి సుప్రీంకోర్టు అనుమతి
- నిర్మాణ వ్యతిరేక పిటిషన్ కొట్టివేత
- కలెక్టర్ ఎన్‌వోసీ చట్టబద్ధమేనని స్పష్టీకరణ
- ప్రభుత్వ భూమిలో నిర్మాణానికి అభ్యంతరం లేదన్న కోర్టు



## అలా జరగకపోతే దేశవ్యాప్తంగా మళ్లీ ఆందోళనలు చేపడతాం

- కేంద్రానికి కాక్రోచ్ జనతా పార్టీ వార్నింగ్!
- విద్యార్థులపై పోలీసుల చర్యలు ఒప్పందానికి విరుద్ధమని కేంద్రంపై సీజేపీ ఆరోపణ
- ఎఫ్ఐఆర్‌లు ఉపసంహరించుకొని అరెస్ట్ అయిన వారిని విడుదల చేయాలని డిమాండ్
- అలా జరగకుంటే మళ్లీ దేశవ్యాప్తంగా నిరసనలు చేపడతామని వార్నింగ్



## యుద్ధ విరామంతో దిగొచ్చిన చమురు ధరలు

- అమెరికా-ఇరాన్ ఉద్రిక్తత తగ్గడంతో చమురు ధరల పతనం
- బ్రెంట్, డబ్ల్యూటీఐ ధరలు ఏడు శాతం వరకు తగ్గుదల
- దౌత్యపరమైన పరిష్కారంపై మార్కెట్‌లో ఆశలు
- ఇంకా పూర్తిగా తొలగని సరఫరా అంతరాయ భయాలు
- చమురు పతనంతో రూపాయికి భారీ ఊరట

**ఒక్కరోజే 7 శాతం పతనం**

# వైసీపీ నేతలకు సన్ స్ట్రోక్స్...

**విజయవాడ :** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో వింత పరిస్థితి కనిపిస్తోంది. ఆ పార్టీలో దూకుడు కలిగిన నేతలు చుట్టూ ఇప్పుడు కేసులు అలుముకుంటున్నాయి. అయితే అవి కూటమి ప్రభుత్వం పెట్టిన కేసులు కాదు. వారి వ్యక్తిగత, కుటుంబ వ్యవహారాలతో నమోదవుతున్నవే అధికం. తాజాగా మాజీ మంత్రి జోగి రమేష్ ఫ్యామిలీ పై ఏకంగా సొంత కోడలు ఫిర్యాదు చేశారు. దీంతో ఆ ఫ్యామిలీకి చిక్కులు తప్పేలా లేవు. మాజీ మంత్రి అప్పలరాజు కొడుకు మూలంగా ఇబ్బందులు తెచ్చుకున్నారు. కొడుకు తో పాటు అరెస్టయ్యారు. మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం సైతం అరెస్టయ్యే అవకాశం ఉంది. అది కూడా కుమారుడు మూలంగానే. ఎందుకంటే కుమారుడి పేరుతో.. ఆస్తి యజమాని బతికి ఉండగానే తప్పుడు ధృవీకరణ పత్రాలతో రిజిస్ట్రేషన్ చేయించారు కాబట్టి.కేవలం కుమారుల మూలంగానే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు ఇప్పుడు పోలీస్ కేసులకు చిక్కారు. అరెస్టులు సైతం నడుస్తున్నాయి. రోడ్డు ప్రమాదాలు అనేవి సహజం. అలానే రోడ్డు ప్రమాదానికి కారణం అయ్యారు మాజీ మంత్రి అప్పలరాజు కుమారుడు. అయితే కుమారుడ్ని కేసు నుంచి తప్పించేందుకు మరొకరిని బలిపశువు చేశారు అప్పలరాజు. అలా కుమారుడ్ని బయటపడేసే క్రమంలో ఇద్దరు దొరికిపోయారు. ప్రస్తుతం ఇద్దరూ ఒకే జైలులో రిమాండ్ ఖైదీలుగా ఉన్నారు. అయితే పెద్దమనిషి పాత్ర పోషించి సమస్య పరిష్కరించుకుంటే బాగుండేది. కానీ దానిని రాజకీయ కుట్రగా ఆయన అభివర్ణిస్తున్నారు.మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం సైతం అలానే తన కుమారుడు మూలంగా కేసుకు గురయ్యారు. తన కుమారుడికి అడ్డగోలుగా నాలుగు కోట్ల రూపాయల విలువైన భూమిని రిజిస్ట్రేషన్ చేయించేందుకు.. ఏకంగా బతికున్న యజమానిని చనిపోయినట్టు చూపించి.. వారి వారసుల పేరుతో తప్పుడు ధృవీకరణ పత్రాలు రూపొందించి.. కుమారుడి పేరుతో



రిజిస్ట్రేషన్ చేయించారు. ఒక రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్నప్పుడు, ఒక పెద్ద మనిషిగా చలామణిలో ఉన్నప్పుడు ఇటువంటి అడ్డగోలు వ్యవహారానికి తెర తీశారు. ఇప్పుడు అడ్డంగా బుక్కయ్యారు. ఏకంగా ఫ్యామిలీతో పాటు పరారీ అయ్యారు.ఇప్పుడు తాజాగా మాజీ మంత్రి జోగి రమేష్ కూడా ఇటువంటి పరిస్థితినే ఎదుర్కొన్నారు. ఈయన కూడా కుమారుడి వల్ల కేసుల్లో చిక్కుకున్నారు. ఆయన ఒక్కరే కాదు ఫ్యామిలీ మొత్తం 11 మందిపై ఇప్పుడు సొంత కోడలు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు అయింది. వరకట్నం తో పాటు గృహహింస పాల్పడుతున్నారంటూ సొంత కోడలు ఫిర్యాదు చేయడం మాత్రం సంచలనంగా మారింది. ఏడాది కిందట కుమారుడికి వివాహం జరిగింది. ఇంతలోనే ఈ వివాదం తలెత్తింది. పరిష్కరించాల్సిన పెద్దమనిషి పాత్రలో ఉండగా నిర్లక్ష్యం చేయడంతోనే ఈ పరిస్థితికి వచ్చింది. ఇది కూడా రాజకీయ కుట్రగా అభివర్ణిస్తున్నారు జోగి రమేష్. ఇలా వైసిపి నేతలకు కుమారుల వల్ల తలవొంపులు వస్తుండడం మాత్రం నిజంగా ఆందోళన కలిగించే విషయమే.

# ఇంద్రకీలాద్రిపై శాకంబరీ మహోత్సవాల కోలాహలం

**19వ సంవత్సరంలోకి అడుగుపెట్టిన శాకంబరీ ఉత్సవాలు**

**దేదీప్యమానంగా రూపుదిద్దుకుంటున్న దుర్గమ్మ సన్నిధి.**

**విజయవాడ** ఇంద్రకీలాద్రిపై వేంచేసియున్న జగన్మాత శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి సన్నిధిలో ప్రతి ఏటా అత్యంత వైభవంగా నిర్వహించే "శాకంబరీ ఉత్సవాలు" సోమవారం ప్రారంభం అయ్యాయి. మూడు రోజుల పాటు శాస్త్రోక్తంగా నిర్వహించేందుకు దేవస్థాన యంత్రాంగం అన్ని ఏర్పాట్లూ పూర్తి చేసింది. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వహణాధికారి వి.కె. శీనా నాయక్ ఉత్సవాల వివరాలను వెల్లడించారు.

ప్రకృతి స్వరూపిణి అయిన శ్రీ అమ్మవారికి ప్రకృతిలో లభించే వివిధ రకాల కూరగాయలు, ఆకుకూరలు మరియు పండ్లతో అలంకరించడమే శాకంబరీ ఉత్సవం. భూలోకంలో సకాలంలో వర్షాలు కురిసి, పాడిపంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలు మరియు రైతాంగం సుఖసంతోషాలతో జీవించాలని కాంక్షిస్తూ ఈ ఉత్సవాలను నిర్వహిస్తారు. ఈ ఉత్సవాలు 2007వ సంవత్సరంలో అప్పటి ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్.ఎస్. చంద్రశేఖర్ ఆజాద్ ఆధ్వర్యంలో ప్రారంభమయ్యాయి. అప్పట్లో దేవస్థాన అర్చక బృందం వరంగల్ భద్రకాళీ ఆలయంలో జరిగే క్రతువులు, శాస్త్ర ప్రమాణాలను పరిశీలించిన అనంతరం ఇంద్రకీలాద్రిపై ఈ సంప్రదాయాన్ని ప్రారంభించిచారు.

నాటి నుండి నేటి వరకు గత 19 సంవత్సరాలుగా దుర్గమ్మ సన్నిధిలో ఈ శాకంబరీదేవి పూజలు నిరంతరాయంగా, వైభవంగా సాగుతున్నాయి. ఈ ఏడాది ఎల్ నినో (ఇశ్రీ ఔత్రినీ) ప్రభావం వల్ల వర్షాలు లేక మార్కెట్లో కూరగాయల లభ్యత తక్కువగా ఉన్నప్పటికీ, దేవస్థాన సిబ్బంది ప్రత్యేక బృందాలుగా ఏర్పడి వివిధ ప్రాంతాలకు వెళ్లి రైతులు, వ్యాపారుల నుండి విరాళాలు సేకరించారు. ఆదివారం సాయంత్రం నాటికే సుమారు 32 టన్నుల కూరగాయలు, ఆకుకూరలు ఇంద్రకీలాద్రికి చేరుకున్నాయి. దీనికి తోడు



విజయవాడ కేదారేశ్వర పేట హోల్సేల్ పండ్ల మార్కెట్ నుండి ఈరోజు రాత్రికి మరో 4 టన్నుల పండ్లు విరాళంగా రానున్నాయి. రైతులు ఎంతో శ్రమతో అందించిన కూరగాయలు, పండ్లు ఆలయం వెలుపల అలంకరణల వల్ల వృథా కాకుండా దేవస్థానం ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటోంది. ఇప్పటికే శాస్త్రోక్తంగా కాయగూరల దండలను సిద్ధం చేశామని, ప్రాంగణమంతా అత్యంత శోభాయమానంగా తీర్చిదిద్దుతున్నామని ఈవో వివరించారు. ఈ మహోత్సవాలు జరిగే ఈ మూడు రోజులలోనూ అమ్మవారి దర్శన సమయాలు సాధారణ రోజుల్లో మాదిరిగానే యథావిధిగా కొనసాగుతాయని, దర్శన సమయాలలో ఎటువంటి మార్పులు ఉండవని ఈవో శీనా నాయక్ స్పష్టం చేశారు.

దేవస్థానం ధర్మకర్తలమండలి చైర్మన్ బొర్రా రాధాకృష్ణ (గాంధీ ), సభ్యులు, దేవస్థానం సిబ్బంది సమన్వయంతో ముందుకు సాగుతున్నామని,ఈ పవిత్ర ఉత్సవాలలో భక్తులందరూ పాల్గొని అమ్మవారి కృపాకటాక్షాలు పొందాల్సిందిగా ఈవో కోరారు

# షర్మిళకు సీరియస్.. లైట్ తీసుకున్న జగన్

**హైదరాబాద్ :** షర్మిలకు ఉదర సంబంధిత సర్జరీ జరిగినా కూడా జగన్మోహన్ రెడ్డి కనీసం స్పందించకపోవడంపై చర్చనీయాంశమైంది. రాజకీయంగా ఎన్నో విబేధాలు, వాదనలు ఉండటం సహజమే అయినప్పటికీ, కుటుంబ బంధాలు, తోడబుట్టిన రక్త సంబంధాల విషయంలో అనుసరించే తీరు ఒక వ్యక్తి నైతికతను తేటతెల్లం చేస్తుంది. కేడర్‌కు, ప్రజలకు ఏ చిన్న కష్టం వచ్చినా తాను ముందుంటానని, వారి వెంటే నడుస్తానని పదే పదే చెప్పుకునే జగన్.. సొంత చెల్లెలు షర్మిలకు ఆపరేషన్ జరిగితే కనీసం పలకరించకపోవడం, ఒక చిన్న సానుభూతి ట్వీట్ కూడా చేయకపోవడం అమానుషమనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. రాజకీయంగా ప్రత్యర్థులుగా ఉన్నవారే మానవతా దృక్పథంతో స్పందించడం గమనార్హం. తెలుగుదేశం పార్టీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు , మంత్రి నారా లోకేష్ లాంటి రాజకీయ ప్రత్యర్థులే స్వయంగా స్పందించి షర్మిల ఆరోగ్యం కుదుటపడాలని, ఆమె త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించి సోషల్ మీడియా వేదికగా ట్వీట్లు చేశారు. కానీ, రక్త సంబంధం ఉన్న సొంత అన్న అయిన జగన్ మాత్రం ఇందుకు పూర్తిగా భిన్నంగా వ్యవహరించి మౌనం వహించారు. రాజకీయ ప్రత్యర్థులకు ఉన్న కనీస స్పందన కూడా తోడబుట్టిన చెల్లెలు విషయంలో సొంత అన్నకు లేకపోవడం ఆయన నైతికతను పూర్తిగా ప్రశ్నార్థకం చేస్తోంది.ఒక రాజకీయ నాయకుడిగా ఎంతటి కక్షలు, విభేదాలు ఉన్నప్పటికీ, కుటుంబ సభ్యుల అనారోగ్య సమయాల్లో మానవత్వాన్ని ప్రదర్శించడం భారతీయ సంస్కృతిలో భాగం. కానీ ఇక్కడ రాజకీయ కక్షలు, విభేదాలు ఏకంగా రక్త సంబంధాల కంటే కూడా ఎక్కువైపోయాయా



అనే అనుమానాలు ప్రజల్లో కలుగుతున్నాయి. అధికారం పోయిన తర్వాత కూడా పాత కక్షలను మనసులో పెట్టుకుని, సొంత చెల్లెలు పట్ల ఇంతటి కఠిన వైఖరి ప్రదర్శించడం ఏమాత్రం సమంజసం కాదని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.తోడబుట్టిన చెల్లెలు ఆసుపత్రిలో ఉండి అనారోగ్యంతో బాధపడుతున్నప్పుడు ఒక అన్నగా ఉండాల్సిన కనీస నైతిక బాధ్యతను, మానవత్వాన్ని కూడా జగన్ విస్మరించడం ఆయన వ్యక్తిగత రాజకీయ శైలిపై తీవ్రమైన మచ్చగా మారుతోంది. రాజకీయ ప్రయోజనాల కోసం, కక్షసాధింపుల కోసం బంధాలను కూడా పూర్తిగా తెంచుకునే స్థాయికి దిగజారారనే అపవాదును ఈ ఘటన ద్వారా జగన్ మూటగట్టుకుంటున్నారని, ఇది భవిష్యత్తులో ఆయన రాజకీయ జీవితానికి మరింత నష్టం చేకూరుస్తుందని విమర్శకులు మండిపడుతున్నారు.

## పనితీరు మారాలి

-మొదటిపేజీ తరువాయి

వేసుకునేలా రైతులను ప్రోత్సహించాలని సూచించారు. దీని నిమిత్తం క్యాంపెయిన్ మోడ్‌లో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. అలాగే ఏ ప్రాంతాల్లో ఏయే పంట సాగు చేయాలనేదానిపై రైతులకు వివరించాలని ముఖ్యమంత్రి చెప్పారు. పంటల బీమా యాక్షన్ ప్లాన్‌ను అమలు చేయాలని సూచించారు. రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాల్లో ప్రభుత్వ సేవల విషయంలో కొంత గ్యాప్ ఉందని సీఎం చంద్రబాబు చెప్పారు. ఆలూరు నియోజకవర్గ పర్యటనలో ఉద్యోగుల పనితీరును చదివి వినిపించినప్పుడు క్షేత్రస్థాయిలో ప్రజల నుంచి వచ్చిన ప్రతిస్పందనను అధికారుల వద్ద సీఎం చంద్రబాబు ప్రస్తావించారు. రంపచోడవరంలో విద్యార్థి శివాని ఆత్మహత్య చేసుకున్న ఘటనను సీఎం చంద్రబాబు అధికారుల వద్ద ప్రస్తావించారు. చదువులో టాపర్ అయిన శివాని చనిపోవడం చాలా ఆవేదన కలిగించిందని అన్నారు. విద్యార్థుల మానసిక ఆరోగ్యాన్ని పరిశీలించేందుకు సైకో మెట్రిక్ టెస్టులను చేయించాలని విద్యా శాఖ ఆదేశించిందని, ఆ దిశగా చర్యలు తీసుకుంటున్నామని అధికారులు సీఎంకు వివరించారు. మానసిన పరిస్థితిని అంచనా వేసేందుకు నిపుణుల సేవలు తీసుకోవడంతోపాటు... టీచర్లకు కూడా అవసరమైన మేరకు శిక్షణ ఇవ్వాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ సమావేశంలో మంత్రి కొలుసు పార్థసారథి, సీఎస్ సాయి ప్రసాద్, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా సహా వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బడి నుంచి మిషన్ 'శక్తిశాట్'కు ఎంపిక...

-మొదటిపేజీ తరువాయి

తరగతి చదువుతున్న కందుల జెస్సీ, 'మిషన్ శక్తిశాట్'కు భారత్ నుంచి ఎంపికైన 20 మంది బాలికల్లో ఒకరిగా నిలిచింది. ఈ ఘనత సాధించిన ఏకైక ఆంధ్రప్రదేశ్ విద్యార్థినిగా ఆమె రికార్డు సృష్టించింది. తన పాఠశాలలోని అటల్ టింకరింగ్ ల్యాబ్స్‌లో చేసిన ప్రయోగాలే తనకు అంతరిక్ష విజ్ఞానంపై ఆసక్తిని పెంచాయని జెస్సీ మంత్రికి వివరించింది. ఏడో తరగతి నుంచే స్పేస్ సైన్స్ పట్ల ఆకర్షితురాలినయ్యానని, మిషన్ శక్తిశాట్‌లో భాగంగా 21 మాడ్యూల్స్‌లో 550 సెషన్ల శిక్షణ తీసుకున్నానని తెలిపింది. భవిష్యత్తులో ఏరోనాటికల్ ఇంజనీర్‌గా స్థిరపడటమే తన లక్ష్యమని ఆమె పేర్కొంది. జెస్సీ సాధించిన విజయంపై మంత్రి నారా లోకేశ్ హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ అంతర్జాతీయ స్థాయికి ఎదగడం రాష్ట్రానికే గర్వకారణమని కొనియాడారు. రాష్ట్రంలో ప్రభుత్వం అభివృద్ధి చేస్తున్న 22 క్లస్టర్లలో 'స్పేస్ సిటీ క్లస్టర్' కూడా ఉందని, అంతరిక్ష రంగంలో యువతకు అపార అవకాశాలు ఉన్నాయని ఆయన వివరించారు. అనంతరం మంత్రి, మిషన్ శక్తిశాట్ పోస్టర్‌ను ఆవిష్కరించి, జెస్సీకి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మిషన్ శక్తిశాట్ డైరెక్టర్, స్పేస్ కిడ్స్ ఇండియా సీఈవో డాక్టర్ శ్రీమతి కేశన్, సంస్కార ఫౌండేషన్ అధ్యక్షురాలు డాక్టర్ జ్యోత్స్న తిరునగరి, పాఠశాల ఉపాధ్యాయురాలు కె.మణిమాల తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల వద్దకే ప్రజాప్రతినిధులు

-మొదటిపేజీ తరువాయి

ప్రభుత్వం రెండేళ్లలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరించేందుకు తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వస్తున్నారు. హోంమంత్రి అనిత అనకాపల్లి జిల్లా పాయకరావుపేట మండలం పాల్‌మాన్ మత్స్యకార గ్రామంలో పర్యటించారు. ఒక్కొక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పార్వతీపురం మన్యం జిల్లా పాచిపెంట మండలంలోని జీలిక వలస, సీతంపేట గ్రామాల్లో మంత్రి సంధ్యారాణి పర్యటించారు. మహిళలతో ఆప్యాయంగా మాట్లాడి సమస్యలపై ఆరా తీశారు. నెల్లూరు జిల్లా ఆత్మకూరులోని ముస్తాపురంలో పర్యటించిన మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. విజయనగరం జిల్లా గజపతినగరం నియోజకవర్గంలోని మరుపల్లిలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఇంటింటికీ వెళ్లి కూటమి పాలనను వివరించారు. చిరు వ్యాపారుల దగ్గరకు వెళ్లి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు.

**ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు**

గుంటూరు జిల్లా తెనాలిలో పర్యటించిన ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు అందజేశారు. కూటమి రెండేళ్ల పాలన గురించి వివరించారు. పల్నాడు జిల్లా అమరావతి మండలం లేమల్లె గ్రామంలో పర్యటించిన ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ఇంటింటికీ వెళ్లి రెండేళ్ల ప్రగతి గురించి వివరించారు. ప్రకాశం జిల్లా దర్శిలో పర్యటించిన టీడీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ గొట్టిపాటి లక్ష్మి ప్రజలను అడిగి సమస్యలపై ఆరా తీశారు. తాగునీటి, డ్రైనేజీ, పింఛన్ల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

**పథకాలు అందుతున్నాయా? లేదా?**

అనంతపురం జిల్లా గుమ్మగట్ల మండలం తాళ్లకేర గ్రామంలో ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమం చేపట్టారు. ముందుగా పార్టీ పెట్టినప్పటి నుంచి సేవలందిస్తున్న నాయకులను సత్కరించి ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి అభివృద్ధి, సంక్షేమం వివరించారు. శ్రీసత్యసాయి జిల్లా గుడిబండలో పర్యటించిన ఎమ్మెల్యే మీా రాజు మౌలిక వసతుల సమస్యలపై ఆరా తీశారు. వెంటనే పరిష్కరించాలని అధికారులు ఆదేశించారు. ఆ తర్వాత ఖ+దీఎ హాస్టల్ భవనాన్ని ప్రారంభించారు. నంద్యాల జిల్లా డోన్‌లో ఎమ్మెల్యే కోట్ల జయప్రకాశ్ రెడ్డి ఇంటింటికీ ప్రచారం కార్యక్రమం చేపట్టారు. ప్రజలతో మాట్లాడి పథకాలు అందుతున్నాయా? లేదా? అని ఆరా తీశారు.

**సిమెంట్ రోడ్లు ప్రారంభం**

పశ్చిమ గోదావరి జిల్లా అత్తిలి మండలం ఖ. సముద్రపుగట్టు గ్రామంలో పర్యటించిన ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమానికి సంబంధించిన కరపత్రాలు ఇంటింటికీ పంపిణీ చేశారు. అనకాపల్లి జిల్లా నర్సీపట్నంలో శాసనసభాపతి అయ్యన్నపాత్రుడు సతీమణి చింతకాయల పద్మావతి, కుమారుడు చింతకాయల రాజేశ్ ఇంటింటికీ ప్రచారం కార్యక్రమం చేపట్టారు. 22 వార్డులో 50 లక్షల రూపాయలతో చేపట్టిన సిమెంట్ రోడ్లను ప్రారంభించారు.

## అంగన్‌వాడీల బలోపేతానికి మరో అడుగు

అంగన్‌వాడీ కేంద్రాలను మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుడుతోంది. చిన్నారుల సమగ్ర అభివృద్ధికి అనుభవజ్ఞులైన మహిళా సీనియర్ సిటిజన్లు, విశ్రాంత మహిళా ఉద్యోగులు, గృహిణుల సేవలను వినియోగించుకునేలా ప్రణాళికలు రూపొందిస్తోంది. స్వచ్ఛందంగా ముందుకొచ్చే మహిళలకు అవకాశం కల్పిస్తూ, అంగన్‌వాడీ కార్యకర్తలకు సహాయకులుగా వారిని వినియోగించనుంది. ఈ కార్యక్రమం ద్వారా పిల్లల్లో మానసిక వికాసం, నైతిక విలువలు, సామాజిక అవగాహన పెంపొందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యంగా ఉంది. ఈ కార్యక్రమంలో భాగంగా ఆసక్తి కలిగిన మహిళలు రోజుకు రెండు గంటల పాటు సమీప అంగన్‌వాడీ కేంద్రాలకు వెళ్లి ఆరేళ్లలోపు చిన్నారులతో సమయం గడపనున్నారు. వారికి నైతిక విలువలు, కుటుంబ బంధాల ప్రాముఖ్యత, జీవిత పాఠాలు, మంచి అలవాట్లు కథల రూపంలో చెప్పడంతో పాటు ఆటలు, పాటలు, సృజనాత్మక కార్యకలాపాల ద్వారా పూర్వ ప్రాథమిక విద్యాబోధనకు సహకరిస్తారు. ప్రభుత్వం అమలు చేస్తున్న 'ఆధార్‌శిల' సిలబస్‌కు అనుగుణంగా విద్యా కార్యక్రమాల్లో భాగస్వాములై పిల్లల్లో నేర్చుకునే ఆసక్తిని పెంపొందిస్తారు. ఈ విధానం ద్వారా చిన్నారుల్లో భాషా నైపుణ్యాలు, ఆలోచనా సామర్థ్యం, సామాజిక నైపుణ్యాలు, ఆత్మవిశ్వాసం పెరుగుతాయని అధికారులు భావిస్తున్నారు. బాపట్ల జిల్లాలోని ఏడు ఐసీడీఎస్ ప్రాజెక్టుల పరిధిలో మొత్తం 1,552 అంగన్‌వాడీ కేంద్రాలు ఉండగా, వాటిలో సుమారు 28 వేల మందికి పైగా చిన్నారులు సేవలు పొందుతున్నారు. ఈ కేంద్రాల్లో కార్యకర్తలకు అదనపు సహకారం అందించడం ద్వారా పిల్లలపై మరింత శ్రద్ధ పెట్టే అవకాశం కలుగుతుందని అధికారులు పేర్కొంటున్నారు. ముఖ్యంగా ఉద్యోగ విరమణ చేసిన మహిళల అనుభవం, గృహిణుల జీవిత అనుభవాలు పిల్లల వ్యక్తిత్వ వికాసానికి ఉపయోగపడతాయని ప్రభుత్వం భావిస్తోంది.

స్వచ్ఛంద సేవలకు ప్రాధాన్యం : ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు ప్రభుత్వం ఇప్పటికే కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసింది. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల మధ్య వారికి అనుకూలమైన సమయంలో అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చి సేవలందించే వెసులుబాటు కల్పించనున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనాలనుకునే మహిళా సీనియర్ సిటిజన్లు, విశ్రాంత మహిళా ఉద్యోగులు, గృహిణులు సంబంధిత ఐసీడీఎస్ సూపర్‌వైజర్లను సంప్రదించి తమ పేర్లను నమోదు చేసుకోవచ్చు. అయితే, ఈ సేవలు పూర్తిగా స్వచ్ఛంద ప్రాతిపదికన ఉండనున్నాయని, ఇందులో పాల్గొనే వారికి ఎలాంటి పారితోషకం చెల్లించబోమని ఐసీడీఎస్ అధికారులు స్పష్టం చేస్తున్నారు.

# ఆగస్టు 1న భోగాపురం విమానాశ్రయ ప్రారంభోత్సవం





- విజయవంతం చేయాలని పిలుపునిచ్చిన
- హోంమంత్రి వంగలపూడి అనిత

**నక్కపల్లి, పెన్ సత్తా జులై 27:** ఆగస్టు 1న ప్రారంభం కానున్న భోగాపురం విమానాశ్రయం ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత పిలుపునిచ్చారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా ప్రారంభం కానున్న అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ తరలిరావాలని హోంమంత్రి అనిత అన్నారు. నక్కపల్లి మంత్రి నివాసంలో హోంమంత్రి అనిత సమక్షంలో సోమవారం పాయకరావుపేట నియోజకవర్గ స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కార్యక్రమ పరిశీలకులు, ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ హాజరయ్యారు. ఈ సందర్భంగా పాయకరావుపేట నియోజకవర్గ పరిధిలోని నాలుగు మండలాల ముఖ్య నాయకులతో ఎమ్మెల్యే సత్యప్రభ ప్రత్యేకంగా సమావేశమై, భోగాపురం విమానాశ్రయ ప్రారంభోత్సవ సభకు భారీ స్థాయిలో జనసమీకరణ చేపట్టేందుకు అవసరమైన కార్యాచరణపై దిశానిర్దేశం చేశారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామం నుంచి ప్రజలు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలి వచ్చేలా సమగ్ర ప్రణాళికలు రూపొందించి, సమన్వయంతో పనిచేయాలని నాయకులకు సూచించారు. ఈ సమావేశంలో నియోజకవర్గ ముఖ్య నాయకులు పాల్గొన్నారు. అనంతరం ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ హోంమంత్రి వంగలపూడి అనితను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, టిడిపి అభిమానులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు

**అనకాపల్లి, పెన్ సత్తా, జులై 27:** దేవాదాయ ధర్మాదాయ శాఖ దేవుని గుమ్మం అలివేలు మంగ సమేత వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో పవిత్ర ఉత్సవాలలో భాగంగా సోమవారం ఆలయ ప్రధాన అర్చకులు పులఖండం విజయబాబు, పులఖండం గిరిబాబు ఆధ్వర్యంలో స్వామి కి ప్రత్యేక పూజలు చేసారు. ఆలయ బేడ మండపం చుట్టూ స్వామివారి ఉత్సవ విగ్రహాలతో బేడా సేవా, మండపారాధన కార్యక్రమాలను భక్తులతో నిర్వహించారు. అన్నమాచార్య వాగ్దేయ వరదాయిని సంస్థ సభ్యులచే సంకీర్తనలు, జానపద నృత్యాలు భక్తులు ఆకట్టుకున్న. ఈ కార్యక్రమంలో

ఉత్సవ కమిటీ చైర్మన్ బొలిశెట్టి శ్రీనివాస రావు, ఈవో కే చందర్ తేజ, పులఖండం ప్రసాద్ బాబు, పులఖండం రాజేష్, ధర్మకర్తలు మడగల శ్రీనివాసరావు
గుండా సాయి,గోలి మురళి, సిహెచ్ నూకరాజు, కొణతాల అరుణ,భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# పంచ భూతాలను కాపాడుకుందాం,పకృతిని రక్షించుకుందాం




నేచర్ వెల్ఫేర్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షుడు అంబటి నవ కుమార్

**అచ్యుతాపురం, పెన్ సత్తా, జులై 27**: పంచ భూతాలను కాపాడుకుంటూ ప్రకృతిని పరి రక్షించు కోవాలని నేచర్ వెల్ఫేర్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షుడు అంబటి నవ కుమార్ అన్నారు. సోమవారం అచ్యుతాపురంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్లో ఎక్కడ లేని విధంగా ఉమ్మడి విశాఖ జిల్లా కాలుష్య కోరల్లో చిక్కుకుందన్నారు. ఉమ్మడి విశాఖ జిల్లాలో అధికంగా రెడ్ జోన్లో కర్మాగారాలు ఉన్నాయి. 1,045 కర్మాగారాలు ఉంటే అందులో 445 సుమారు గా రెడ్ జోన్ లో ఉన్నాయి. 380 ఆరంజ్ జోన్,180 గ్రీన్ జోన్లో ఉన్నాయి. 33శాతం గ్రీన్ జోన్ నిబంధనను ఏ కర్మగారం పాటించడం లేదన్నారు. ఫలితంగా ఉమ్మడి విశాఖ జిల్లాలో పల్లెల్లో కూడా కాలుష్యం ఏర్పడి ప్రజలు అస్వస్థతకు గురవుతున్నారు. కర్మాగారాలు సి ఎస్ ఆర్ నిధులను ప్రభుత్వానికి తెలియకుండా సక్రమమార్గంలో కాకుండా కోహన వ్యక్తులతో కుమ్మక్కై ప్రక్క తోవ పట్టిస్తుందన్నారు. రాష్ట్రంలో ప్రతి ఇంటికి మొక్కలు పంపిణీ చేసే కార్యక్రమాన్ని త్వరలో ప్రారంభిస్తున్నామన్నారు. యలమంచిలి నియోజకవర్గం రాంబిల్లి మండలం పంచదార్ల కొండ పై గ్రావెల్ తవ్వకాలకు ఇచ్చిన అనుమతుల్ని రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేయడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. కొండకర్ల ఆవను యోకో టూరిజంగా ప్రభుత్వం ప్రకటించడం పట్ల కూడా ఆయన హర్షం వ్యక్తం చేశారు. పర్యావరణ పరిరక్షణకు కుల మతాలు రాజకీయాలకు అతీతంగా అందరూ సమిష్టిగా పోరాడాలని పర్యావరణాన్ని పరిరక్షించాలని అయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు రుక్మాకర్, అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు గొంతిన భక్త సాయిరామ్, విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు వి.శ్రీలక్ష్మి, సారధి , ఎం.జయ రాజ్ కుమార్ వివిధ జిల్లా అధ్యక్షులు, కౌన్సిల్ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

# దేశ రాజధానిలో కలం కార్మికుల పోరుబాట..!!







- ఇండియన్ ఫెడరేషన్ వర్కింగ్ జర్నలిస్టు ఆధ్వర్యంలో నిరసన.
- జంతర్ మంతర్ వద్ద ఒక్కరోజు శాంతి యుతంగా హస్తినలో కలం కార్మికుల పోరుబాట..!!
- డిమాండ్ల సాధనకు ఓకే గొడుగు కిందకు వచ్చిన సంఘాలు

**కవిటి , పెన్ సత్తా, జులై 27:**:ప్రపంచంలో జరిగే ఎన్నో నిరసన,ఆందోళన కార్యక్రమాలను ప్రభుత్వాల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారాన్ని కోరుకునే జర్నలిస్టులు తమ హక్కుల సాధన కోసం భారతదేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన ముఖ్య ప్రతినిధులు ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఒకరోజు శాంతియుత నిరసన దీక్ష కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఇండియన్ ఫెడరేషన్ వర్కింగ్ జర్నలిస్టు ఆధ్వర్యంలో జరిగినటువంటి ఈ కార్యక్రమానికి తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్,ఆంధ్రప్రదేశ్ ఫెడరేషన్ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ మద్దతు తెలిపింది.ఏపీ ఎఫ్ డబ్ల్యూ జె రాష్ట్ర అధ్యక్షులు ఎన్.ఈశ్వరరావు ఆధ్వర్యంలో శ్రీకాకుళంజిల్లా నుంచి ఒక బృందం ఢిల్లీ చేరుకొని పోరబాటలో పాల్గొన్నారు.ఈ క్రమంలో ఉద్దానం మీడియా వ్యవస్థాపకులు బావన. శ్రీకాంత్ జంతర్ మంతర్ వద్ద ప్రసంగించి వివిధ రాష్ట్రాల నాయకుల అభినందనలను అందుకున్నారు.

హక్కుల సాధన వేదికైన జంతర్ మంతర్ వద్ద తెలుగు రాష్ట్రాల జర్నలిస్ట్ నాయకులు దాదాపు రెండు వేల కిలోమీటర్ల పైన ప్రయాణం చేసి ఉద్యమ బాట చేపట్టాల్సి వచ్చిందని శాఖ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.ఈశ్వరరావు అభిప్రాయపడ్డారు. మన హక్కులను మనము సాధించుకునేందుకు ఆందోళన కార్యక్రమాలను నిర్వహించుకునే స్థాయికి ఫోర్త్ ఎస్టేట్ ఈరోజు జంతర్ మంతర్ వద్ద నిర్వహించిందని ఆవేదన వ్యక్తం చేశారు. భారతదేశంలో పలు రాష్ట్రాలలో ఇప్పటికే పెన్షన్ పథకం జరుగుతుండగా, ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాలలో హామీలకే ఈ డిమాండ్ పరిమితం అయిందని,మీడియా యాజమాన్యాలు జర్నలిస్టుల శ్రమదోపిడిని దోచుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల ఐక్యతతో మన హక్కులను సాధించుకోవచ్చని, రాష్ట్రాలకు, ప్రాంతాలకు అతీతంగా కలం కార్మికులు ఒకే తాటిపైకి రావాలని పిలుపునిచ్చారు.

గ్రామీణ స్థాయి విలేకరుల పరిస్థితి దారుణం

జర్నలిస్ట్ వృత్తిలో కీలకమైనటువంటి గ్రామీణ విలేకరుల పరిస్థితి దారుణంగాదని ఉద్దానం మీడియా వ్యవస్థాపకులు భావన శ్రీకాంత్ ఆవేదన వ్యక్తం చేశారు.జర్నలిస్టులు క్లిష్ట పరిస్థితులలో ఉన్నప్పుడు మీడియా యాజమాన్యాలు అండగా ఉండడం లేదని,ఆరోగ్య, వృత్తి భద్రత లేని పరిస్థితులలో కలం కార్మికులు తమ వృత్తి ధర్మాన్ని నిర్వర్తిస్తున్నారని పలు ఉదాహరణలతో జాతీయ యూనియన్ నాయకుల దృష్టికి తీసుకువెళ్లారు.జాతీయ పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, రైల్వే పాస్ 50% రాయితీని పునరుద్ధరించాలని, జర్నలిస్టులకు రక్షణ చట్టం పార్లమెంట్లో ఆమోదించాలని, నేషనల్ మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని,మీడియా సంస్థలు కనీస వేతనం అమలు చేయాలని ఈ సందర్భంగా కోరారు. హక్కుల సాధన కోసం మరిన్ని ఉద్యమాలు అవసరం లేకుండా,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.వేలాది కిలోమీటర్ల ప్రయాణం చేసి ఆందోళనకు వచ్చిన కలం కార్మికులకు ప్రభుత్వాలు అండగా నిలవాలని కోరారు.ఈ కార్యక్రమానికి ఢిల్లీ జర్నలిస్ట్ యూనియన్ ఆఫ్ ఫెడరేషన్ అధ్యక్షులు మారత్ రాజా,తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు సోమయ్య,జనరల్ సెక్రెటరీ తన్నీరు శ్రీనివాస్, ఆంధ్రప్రదేశ్ ఫెడరేషన్ వర్కింగ్ జర్నలిస్ట్ రాష్ట్ర నాయకులు ఎం వివి మల్లేశ్వరరావు, కళ్యాణ్ చక్రవర్తి,హరీష్ బాబు పాల్గొన్నారు.

## దస్తావేజు లేకర్ల వృత్తిపరమైన డిమాండ్ లు నెరవేర్చాలి.



**నక్కపల్లి, పెన్ సత్తా జూలై 27:** దస్తావేజు లేఖరుల వృత్తి పరమైన డిమాండ్ నెరవేర్చాలని
నక్కపల్లి సబ్ రిజిస్టర్ ఆఫీస్ పరిధిలోని దస్తావేజు లేఖరుల సంఘ నాయకులు కోరారు. జీవో నెంబర్ 396 రద్దు చేయాలంటూ చేపట్టిన పెన్ డౌన్ సమ్మె కార్యక్రమం సోమవారం 8వ రోజు కొనసాగింది. ఈ సందర్భంగా సంఘ సభ్యులందరూ మాట్లాడుతూ
ఆర్ఎస్కే సెంటర్లపై వచ్చిన జీవో నెంబర్ 396 ను రద్దు చేయాలని నిరసన చేపట్టడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పిపిపి విధానంలో రిజిస్ట్రేషన్ శాఖను ప్రైవేటుపరం చేయడం వల్ల ప్రజలకు ఇబ్బందులతో పాటు దస్తావేజులేఖరుల మనుగడ పూర్తిగా కోల్పోతారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణం జీవో నెంబర్ 396 ను రద్దు చేసి దస్తావేజు లేఖరులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు దాతారం మురళీకృష్ణ, కార్యదర్శి బత్తుల శ్రీను, ట్రెజరర్ లోవరత్నం ,జాయింట్ సెక్రటరీ డిఎంపి కుమార్, త్రినాథ్ ,నవీన్, నూకరాజు,బొంతు రాజు ,ముద్దా బాబ్జి, సాయి తేజ, శేఖర్,మదీనా, బాబ్జి, కొంగర రాంబాబు గోవిందు, రమేషు , వరహాలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు అనకాపల్లిలో స్టూడెంట్, యూత్ సమస్యలపై వైసిపి భారీ ర్యాలీ

ర్యాలీ విజయవంతం చేయాలని కోరిన వీసం



**నక్కపల్లి, పెన్ సత్తా, జులై 27:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా, విద్యార్థులు, యువత ఎదుర్కొంటున్న సమస్యలపై జిల్లా కేంద్రం అనకాపల్లిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి వీసం రామకృష్ణ కోరారు. సోమవారం స్థానిక వైసీపీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ మంగళవారం అనకాపల్లి లో వైస్సార్సీపీ ఆధ్వర్యంలో జరుగుతున్న స్టూడెంట్, యూత్ సమస్య లపై
జరుగుతున్న నిరసన ర్యాలీ కి పాయకరావుపేట నియోజకవర్గం నుంచి వైయస్సార్సీపి యూత్ వింగ్ అధ్యక్షులు పోచిన నరేష్, స్టూడెంట్ వింగ్ అధ్యక్షులు యలమంచిలి చందు ఎస్ రాయవరం మండలం యూత్ అధ్యక్షులు వియ్యపు సింహాద్రి, నక్కపల్లి స్టూడెంట్ వింగ్ ప్రెసిడెంట్ ప్రగడ సాయి కుమార్ ఆధ్వర్యంలో భారీగా విద్యార్థులు, యువత తరలి వెళ్లేందుకు ఏర్పట్లు జరుగుతున్నాయన్నారు. ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మీసం రామకృష్ణ కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులు గొర్ల గోవిందు, ఎంపీటీసీ సభ్యులు గంటా తిరుపతిరావు తదితరులు ఉన్నారు.

## జగన్నాథ స్వామి ఆలయ హుండీ లెక్కింపు.



**అనకాపల్లి, పెన్ సత్తా, జులై 27:** గవరపాలెం అగ్రిమగ్రి చెట్టు వద్ద కొలువైన సుభద్రా బలభద్ర సమేత జగన్నాథ స్వామి రథయాత్ర మహోత్సవాలు పూర్తి అయిన సందర్భంగా సోమవారం ఆలయ మండపంలో భక్తులు నగదును హుండీ లెక్కించారు. భక్తులు హుండీ ద్వారా, దర్శనం టికెట్లు ద్వారా పది రోజులకు వచ్చిన ఆదాయం 18.44.366.(18 లక్షల 44 వేల 366 రూ ఆదాయం వచ్చిందని ఆలయ అధికారులు తెలియజేశారు. గత ఏడాది కంటే ఈ ఏడాది 3 లక్ష,0 7 వేల 999రూపాయలు ఎక్కువ వచ్చిందని చైర్మన్ ఈవో తెలియజేశారు. ఈ కార్యక్రమం ఆలయ కమిటీ చైర్మన్ దాడి బుజ్జి, ఆలయ కార్య నిర్వహణ అధికారి కె చంద్ర తేజ, బి మురళీ, తదితరులు పాల్గొన్నారు.

## దస్తావేజు లేకర్ల న్యాయమైన కోరికను తీర్చాలి.

8వ రోజుకు చేరిన దస్తావేజు లేఖరుల పెన్డౌన్ సమ్మె



**నక్కపల్లి , పెన్ సత్తా, జులై 27**::దస్తావేజులేఖరుల న్యాయపరమైన కోరికను తీర్చాలని దస్తావేజు లేకరులు డిమాండ్ చేశారు.
నక్కపల్లి సబ్ రిజిస్టర్ ఆఫీస్ పరిధిలోని దస్తావేజు లేఖరుల పెన్డౌన్ సమ్మె 8వ రోజు కొనసాగింది.
ఆర్ఎస్కే సెంటర్లపై వచ్చిన జీవో నెంబర్ 396 ను రద్దు చేయాలని నిరసన తెలియజేస్తూ దస్తావేజు లేఖరుల పెన్డౌన్ చేస్తూ నిరసన తెలిపారు పిపిపి విధానంలో రిజిస్ట్రేషన్ శాఖను ప్రైవేటుపరం చేయడం వల్ల ప్రజలకు ఇబ్బందులతో పాటు దస్తావేజులేఖరుల మనుగడ పూర్తిగా మారిపోతుందని తక్షణం జీవో నెంబర్ 396 ను రద్దు చేసి దస్తావేజు లేఖరులను ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు దాతారం మురళీకృష్ణ, కార్యదర్శి బత్తుల శ్రీను, ట్రెజరర్ లోవరత్నం ,జాయింట్ సెక్రటరీ డిఎంపి కుమార్, త్రినాధ్ ,నవీన్, నూకరాజు,బొంతు రాజు ,ముద్దా బాబ్జి, సాయి తేజ, శేఖర్,మదీనా, బాబ్జి, కొంగర రాంబాబు గోవిందు, రమేషు , వరహాలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలను మభ్య పెట్టకండి,నిజాలు మాట్లాడండి..హుందాగా ఉండండి.

వైసిపి నేతలకు ప్రభుత్వ విప్ బెందాళం.అశోక్ బాబు సూచన.



**కవిటి , పెన్ సత్తా, జులై 27**:ఇచ్ఛాపురం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ బెందాళం.అశోక్ బాబు తన క్యాంప్ కార్యాలయంలో సోమవారం పత్రిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్ని రోజులు క్రితం దురదృష్టవశాత్తు పలాస లో జరిగిన మాజీ మంత్రి అప్పలరాజు కుమారుడు బైక్ తగిలి చనిపోయిన యాదవ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి మృతి చెందడం జరిగింది.అయితే ఆ కేసులో తన కుమారుని రక్షించడానికి కేసును తారుమారు చేసే క్రమంలో మాజీ మంత్రి అప్పలరాజును పోలీసులు అరెస్ట్ చేశారు.అరెస్ట్ అయిన అప్పలరాజు మత్స్యకార సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి కావడంతో ఆ కులం మద్దతు కూడ కట్టడం కోసం ఈ నియోజకవర్గంలో వైసిపి నాయకులు ఆరాటపడుతున్నారని, వైసీపీ పార్టీ అధికారంలో ఉండగా మంత్రి హోదాలో అప్పలరాజు ఏనాడైనా ఈ నియోజకవర్గంలో మత్స్యకారులు సమస్యల గురించి ఆలోచించారా అని విమర్శించారు.శ్రీకాకుళం జిల్లా ప్రశాంతతకు మారుపేరని ఇక్కడ వర్గ రాజకీయాలు,కుల రాజకీయాలు చేయకండి, నిజాలు మాట్లాడండి. హుందాగా ఉండండి. ప్రజలను ఎట్టి పరిస్థితుల్లో మభ్య పెట్టకండని,మీ పార్టీ మొత్తం నేరస్తులతో నిండిపోయిందని ఘాటుగా విమర్శించారు.ఇచ్ఛాపురం నియోజకవర్గం లో సమస్యలు ఉన్నాయి,కానీ తన హయాంలో శాశ్వతమైన బ్రిడ్జిలు, విశాలవంతమైన రోడ్లు, కాలేజీలు,మౌలిక వసతులు చాలా వరకు తీర్చాం. అయితే ఇంకా కొన్ని సమస్యలు ఉన్నాయి. సోషల్ మీడియాలో మీ ప్రతాపం కాదు ప్రజల సమస్యలు నేరుగా తెలుసుకోండని నియోజకవర్గ వైఎస్ఆర్సిపి నాయకులుని ఘాటుగా హెచ్చరించారు.మీరు గత 5సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పుడు అరెస్టులు,అక్రమ కట్టడాలు తప్ప అభివృద్ధి అనేది అసలులేదని మీ హయాంలో ప్రభుత్వ సొమ్ముతో పార్టీ ప్రచారము మరియు మీ బొమ్మలు వేసుకున్నారే గాని అభివృద్ధి అస్సలు చేయలేదని మళ్లీ చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయ్యాక రాష్ట్రానికి ఒక బ్రాండ్ ఇమేజ్ వచ్చిందని పేర్కొన్నారు.2014 నుండి 2024 వరకు తన హయాంలో జరిగిన అభివృద్ధి,విధులు,నిధులు గురించి చర్చకి సిద్ధమా?అని ప్రశ్నించారు.ఇకనైనా మీ భాష,మీ యాస మార్చండి లేకపోతే ఈ కూటమి ప్రభుత్వం ఇక సహించేది లేదని ఘాటుగా విమర్శించారు.

## భక్తి వెల్లువ.. అన్నదానానికి ఉదార విరాళాలు

## ధవలేశ్వరం కుటుంబం నుంచి రూ.1 లక్ష విరాళం



**ఆత్రేయపురం , పెన్ సత్తా, జులై 27**:ఏడువారాల శ్రీ చందన స్వరూపుడు వెంకటేశ్వర స్వామివారి సన్నిధిలో సోమవారం భక్తి వాతావరణం నెలకొంది. స్వామివారి దర్శనార్థం వివిధ ప్రాంతాల నుంచి వేలాదిగా తరలివచ్చిన భక్తులు ప్రత్యేక పూజల్లో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. సోమవారం ఏడు వారాల ప్రదక్షిణ ముగించుకున్న అనంతరం ఆలయంలో అష్టోత్తరం నిత్య కళ్యాణం పూజా కార్యక్రమం భక్తుల అత్యంత సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయంలో కొనసాగుతున్న నిత్య అన్నదాన పథకానికి భక్తులు తమ వంతు సహకారం అందిస్తూ దాతృత్వాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా దవిలేశ్వరానికి చెందిన కూచిభొట్ల సుశీల, వారి కుటుంబ సభ్యులు నిత్య అన్నదాన సేవకు రూ.1,00,000 విరాళాన్ని సమర్పించారు. భక్తుల సహకారంతో నిరంతరంగా కొనసాగుతున్న అన్నదాన కార్యక్రమానికి ఈ విరాళం మరింత తోడ్పాటునందించనుంది.
విరాళదాతలను ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చారణతో ఆశీర్వదించగా, ఆలయ సూపరింటెండెంట్ పులపర్తి రాంబాబు స్వామివారి చిత్రపటాన్ని అందజేసి సత్కరించారు.

# రైతులకు సమీకృత వ్యవసాయ విధానం పై శిక్షణ కార్యక్రమం.





**పరవాడ, పెన్ సత్తా, జులై 27**: పరవాడ గ్రామంలో వ్యవసాయ శాఖ, ఆత్మ వారి సౌజన్యంతో రైతులకు సమీకృత వ్యవసాయ విధానం పై శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న అనకాపల్లి వ్యవసాయ సహాయ సంచాలకులు కే.ధనలక్ష్మి మాట్లాడుతూ సమీకృత వ్యవసాయ విధానం పై ఈ గ్రామంలో రైతులకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పంటల్లో వచ్చే చీడపురుగులు గురించి రైతులకు వివరించారు, వరి పంటకు గాను పొటాషియం రెండు దఫాలుగా వేయాలని తెలిపారు, సూక్ష్మ పోషకాలు కూడా వెయ్యాలని తెలిపారు. రైతులు సేంద్రియ ఎరువులు కూడా వాడాలని తెలిపారు. ఈ సమీకృత వ్యవసాయ విధానం అనేది పాడి,పంట అని తెలిపారు. సేంద్రీయ వ్యవసాయం, ప్రకృతి వ్యవసాయం, పశువులు, గేదలు, ఆవులు, గొర్రెలు, మేకలు, ఉద్యానవన పంటలు, నూతన వ్యవసాయ విధానం, ఈ సమీకృత వ్యవసాయం కింద వస్తాయని తెలిపారు. అదే విధంగా ప్రతి రైతు ఎరువులు వినియోగం తగ్గించాలని, సేంద్రియ ఎరువులు వాడాలని తెలిపారు. ఈ సమీకృత వ్యవసాయ విధానం చేయడం వలన వ్యవసాయంలో అధిక దిగుబడిలు సాధించడంతోపాటు నేల సారాన్ని కాపాడుకోవడానికి ఈ సమీకృత వ్యవసాయం చాలా లాభదాయకమని తెలిపారు. బీసీటీ, కేవీకే కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర శ్రీహరి రావు మాట్లాడుతూ.. సమీకృత వ్యవసాయం చేయడం వలన రైతులకు అధిక లాభం కలిసి వస్తుందని తెలిపారు. ఈ సమీకృత వ్యవసాయం విధానం పూర్వం మన రైతుల అవలంబించే వారిని తెలిపారు. ఈ సమీకృత వ్యవసాయ విధానంలో పుట్టగొడుగుల పెంపకం, తేనెటీగల పెంపకం, పశువులు పెంపకం, గొర్రెలు మేకల పెంపకం వంటి పద్ధతులు చేయడం వలన రైతులకు అధిక ఆదాయం సమకూరుస్తుందని తెలిపారు. అదేవిధంగా సమీకృత వ్యవసాయ పద్ధతుల ద్వారా ఉద్యానవన పంటలు అయినా అరటి, కొబ్బరి సపోటా, జామ కూరగాయలు వంటి పంటలు సమీకృత వ్యవసాయంలో జత చేసుకొని చేసుకుంటే ఆదాయం కలిసొస్తుందని తెలిపారు. అదేవిధంగా రసాయనిక ఎరువులు బదులు సేంద్రియ ఎరువులు వాడాలని తెలిపారు, రైతులందరూ సమీకృత వ్యవసాయం చేయాలని అన్నారు. రైతులందరూ జీవన ఎరువులు అయినటువంటి, కేఆర్బి, ఏఎస్బి, పిఎస్బి, జీవన ఎరువులు వాడాలని తెలిపారు. ఉద్యాన శాఖ అధికారి లావణ్య మాట్లాడుతూ ఈ సమీకృత వ్యవసాయ పద్ధతుల వలన రైతులకు చాలా ఉపయోగాలు ఉన్నాయని తెలిపారు. ఈ సమీకృత వ్యవసాయ విధానము ద్వారా రైతులు అధిక ఆదాయం సమకూరుస్తుందని తెలిపారు. ఈ సమీకృత వ్యవసాయ పద్ధతులు వలన ఉద్యాన పంటలైన కూరగాయలు,అరటి జామ,సపోటా మొదలగు ఉద్యానవన పంటలు కూడా సమీకృత వ్యవసాయ విధానము ద్వారా రైతులు విలంబించని తెలిపారు. జామ పంటకు హెక్టార్కు 40,000/- రాయితీ అని, అదేవిధంగా బొప్పాయికు 28,000/- రాయితీ అని , కొబ్బరి కి 30,000 రాయితీ అని అన్నారు. కూరగాయలు సాగు చేసే రైతులు కు ఎకరాకు 1,200/- రూపాయలు రైతు ఇస్తామని అన్నారు. దీనికిగాను ఆధార్ కార్డు,భూమి పట్టాదార్ పాస్ పుస్తకం, బ్యాంక్ ఎకౌంటు పట్టుకొని రైతు సేవ కేంద్రం సిబ్బంది గానీ (లేదా)ఉద్యవన కార్యాలయం అనకాపల్లి,గుండాల దగ్గరికి రావాలని తెలిపారు ఆత్మ ఏటీఎం పి.రామకృష్ణ మాట్లాడుతూ ఈ సమీకృత వ్యవసాయ విధానమనేది పాడి, పంట అనే నినాదంతో పూర్వం మన రైతులు ఈ సమీకృత వ్యవసాయ పద్ధతులు పాటించేవారు అని తెలిపారు. ఈ సమీకృత వ్యవసాయ పద్ధతులు వలన అధిక ఆదాయము సమకూరుస్తుందని తెలిపారు. అదేవిధంగా సమగ్ర పోషక ఎరువులు వినియోగం ఎంత అవసరం అని,ఇందులో రసాయన ఎరువులతో పాటు,సేంద్రియ ఎరువులు, జీవన ఎరువులు మరియు పచ్చి రొట్టె ఎరువులు సమతుల్యంగా ఉపయోగించాలని తెలిపారు. రైతులందరూ కేవలం రసాయన ఎరువుల పై మాత్రమే ఆధారపడకుండా నేల పరీక్షలు ఆధారంగా అవసర మైన మోతాదులో ఎరువులు వాడితే పంటలు బాగా పెరుగుతాయని, దిగుబడి మెరుగుపడి, నేల సారం పెరుగుతుందని, పంట దిగుబడి మెరుగువుతుందని ఎరువులు ఖర్చు తగ్గుతుందని పర్యావరణానికి మేలు జరుగుతుందని, రైతులు ఈ జీవన ఎరువులు వాడాలని తెలిపారు. అదేవిధంగా ఎకరాకు 500 ఎంఎల్ నానో యూరియా అన్ని రకాల పంటలకు పిచికారి చేసుకోవచ్చని తెలిపారు. తప్పనిసరిగా పాటించాలని తెలిపారు, అదేవిధంగా ప్రతి రైతు తప్పనిసరిగా రసాయనికి ఎరువులు బదులుగా,జీవన ఎరువులు వాడాలని తెలిపారు రైతులు ఈ జీవన ఎరువులు వాడకం వలన భూమి సారవంతం అవుతుందని తెలిపారు. వ్యవసాయ అధికారి ఎం. రమాదేవి మాట్లాడుతూ వ్యవసాయ శాఖ ద్వారా అమలు అవుతున్న పథకాలు, రాయితీలు గురించి రైతులకు తెలిపారు. పంట వేసిన ప్రతి రైతు ఈ పంట నమోదు తప్పనిసరిగా చేసుకోవాలన్నారు. వరి పంట వేసే రైతులందరూ పంట బీమా చేసుకోవాలని తెలిపారు. పంట బీమా వరి పంటకు ఎకరాకు 84 రూపాయలతో మీ దగ్గరలో ఉన్న మీ సేవ కేంద్రంలో నమోదు చేసుకోవాలని అన్నారు. పంట బీమా చేసుకోవడానికి గాను ఆధార్ కార్డు, పట్టాదారు పాస్ పుస్తకం, ఫోన్ నెంబర్ పట్టుకొని మీసేవ కేంద్రం లో నమోదు చేసుకోవాలన్నారు.పకృతి వ్యవసాయ సిబ్బంది ఎఫ్ఎండి మహాలక్ష్మి మాట్లాడుతూ.. పకృతి వ్యవసాయ పద్ధతుల ద్వారా రైతులు తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించవచ్చు అని తెలిపారు. అదేవిధంగా ఈ పకృతి వ్యవసాయ విధానము ద్వారా రైతులు బీజామృతంతో విత్తన విత్తన శుద్ధి చేసుకోవాలని రైతులకు తెలిపారు. ప్రతి ఒక్క రైతు పీఎండీఎస్ విత్తనాల వేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మ ఏటీఎం పి. రామకృష్ణ, గ్రామ వ్యవసాయ విస్తీర్ణ అధికారులు, ఏపీసీన్ఫ్ సిబ్బంది, రైతులు,రైతు సోదరులు పాల్గొన్నారు.



# రెండేళ్ల పాలన అభివృద్ధి, సంక్షేమం పై హోం మంత్రి అనిత ఇంటింటికి ప్రచారం.





- పేట నియోజకవర్గం అభివృద్దే లక్ష్యం
- అర్హులందరికీ సంక్షేమ పథకాలు

**నక్కపల్లి , పెన్ సత్తా, జులై 27**::- అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరేలా కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. పాయకరావుపేట మండలం పాల్మన్‌పేటలో నిర్వహించిన 'రెండేళ్ల నమ్మకం -- అభివృద్ధి, సంక్షేమం' కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు హోం మంత్రికి ఘన స్వాగతం పలికారు. మహిళలుఅడుగడుగునా హారతులతో స్వాగతిస్తూ ఆత్మీయంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో భాగంగా హోం మంత్రి అనిత ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం రెండేళ్లలో అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి అనిత మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం రెండింటికీ సమాన ప్రాధాన్యం ఇస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కొత్త పరిశ్రమలను తీసుకొస్తున్నామని తెలిపారు. ఉత్తరాంధ్రను అభివృద్ధికి కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.పాయకరావుపేట నియోజకవర్గాన్ని పరిశ్రమలు, పర్యాటక రంగాలకు కేంద్రంగా అభివృద్ధి చేస్తున్నామని పేర్కొన్నారు. నియోజకవర్గంలో చేపట్టే ప్రతి ముఖ్య కార్యక్రమాన్ని పాల్మన్‌పేట గ్రామం నుంచే ప్రారంభించడం ఆనవాయితీగా కొనసాగిస్తున్నామని చెప్పారు. రానున్న రోజుల్లో పాల్మన్‌పేట పంచాయతీ పరిధిలోని అన్ని గ్రామాలను అభివృద్ధి చేస్తామని, పాయకరావుపేట సమగ్ర అభివృద్ధే తమ లక్ష్యమని హోం మంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పాయకరావుపేట నియోజకవర్గ కన్వీనర్ కోప్పిశెట్టి వెంకటేష్, అనకాపల్లి జిల్లా నాయకులు లాలం కాశి నాయుడు, కాపు కార్పొరేషన్ చైర్మన్ పెద్దిరెడ్డి చిట్టిబాబు, పాయకరావుపేట టిడిపి మండల ప్రెసిడెంట్ చంచర్లపు పద్దు, మార్కెట్ యార్డ్ చైర్మన్ దేవవరపు సత్యనారాయణ, నాలుగు మండలాల పార్టీ ప్రెసిడెంట్లు, క్లస్టర్ ఇన్చార్జిలు, పిఎసిఎస్ చైర్మన్లు, గ్రామ శాఖ నాయకులు, పాల్గొన్నారు.






# వైసీపీ నేతలకు సన్ స్ట్రోక్స్...

**విజయవాడ,, జూలై 27,**

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో వింత పరిస్థితి కనిపిస్తోంది. ఆ పార్టీలో దూకుడు కలిగిన నేతలు చుట్టూ ఇప్పుడు కేసులు అలుముకుంటున్నాయి. అయితే అవి కూటమి ప్రభుత్వం పెట్టిన కేసులు కాదు. వారి వ్యక్తిగత, కుటుంబ వ్యవహారాలతో నమోదవుతున్నవే అధికం. తాజాగా మాజీ మంత్రి జోగి రమేష్ ఫ్యామిలీ పై ఏకంగా సొంత కోడలు ఫిర్యాదు చేశారు. దీంతో ఆ ఫ్యామిలీకి చిక్కులు తప్పేలా లేవు. మాజీ మంత్రి అప్పలరాజు కొడుకు మూలంగా ఇబ్బందులు తెచ్చుకున్నారు. కొడుకు తో పాటు అరెస్టయ్యారు. మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం సైతం అరెస్టయ్యే అవకాశం ఉంది. అది కూడా కుమారుడు మూలంగానే. ఎందుకంటే కుమారుడి పేరుతో.. ఆస్తి యజమాని బతికి ఉండగానే తప్పుడు ధృవీకరణ పత్రాలతో రిజిస్ట్రేషన్ చేయించారు కాబట్టి.కేవలం కుమారుల మూలంగానే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు ఇప్పుడు పోలీస్ కేసులకు చిక్కారు. అరెస్టులు సైతం నడుస్తున్నాయి. రోడ్డు ప్రమాదాలు అనేవి సహజం. అలానే రోడ్డు ప్రమాదానికి కారణం అయ్యారు మాజీ మంత్రి అప్పలరాజు కుమారుడు. అయితే కుమారుడ్ని కేసు నుంచి తప్పించేందుకు మరొకరిని బలిపశువు చేశారు అప్పలరాజు. అలా కుమారుడ్ని బయటపడేసే క్రమంలో ఇద్దరు దొరికిపోయారు. ప్రస్తుతం ఇద్దరూ ఒకే జైలులో రిమాండ్ ఖైదీలుగా ఉన్నారు. అయితే పెద్దమనిషి పాత్ర పోషించి సమస్య పరిష్కరించుకుంటే బాగుండేది. కానీ దానిని రాజకీయ కుట్రగా ఆయన అభివర్ణిస్తున్నారు.మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం సైతం అలానే తన కుమారుడు మూలంగా కేసుకు గురయ్యారు. తన కుమారుడికి అడ్డగోలుగా నాలుగు కోట్ల రూపాయల విలువైన భూమిని రిజిస్ట్రేషన్ చేయించేందుకు.. ఏకంగా బతికున్న



యజమానిని చనిపోయినట్టు చూపించి.. వారి వారసుల పేరుతో తప్పుడు ధృవీకరణ పత్రాలు రూపొందించి.. కుమారుడి పేరుతో రిజిస్ట్రేషన్ చేయించారు. ఒక రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్నప్పుడు, ఒక పెద్ద మనిషిగా చలామణిలో ఉన్నప్పుడు ఇటువంటి అడ్డగోలు వ్యవహారానికి తెర తీశారు. ఇప్పుడు అడ్డంగా బుక్కయ్యారు. ఏకంగా ఫ్యామిలీతో పాటు పరారీ అయ్యారు.ఇప్పుడు తాజాగా మాజీ మంత్రి జోగి రమేష్ కూడా ఇటువంటి పరిస్థితినే ఎదుర్కొన్నారు. ఈయన కూడా కుమారుడి వల్ల కేసుల్లో చిక్కుకున్నారు. ఆయన ఒక్కరే కాదు ఫ్యామిలీ మొత్తం 11 మందిపై ఇప్పుడు సొంత కోడలు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు అయింది. వరకట్నం తో పాటు గృహహింస పాల్పడుతున్నారంటూ సొంత కోడలు ఫిర్యాదు చేయడం మాత్రం సంచలనంగా మారింది. ఏడాది కిందట కుమారుడికి వివాహం జరిగింది. ఇంతలోనే ఈ వివాదం తలెత్తింది. పరిష్కరించాల్సిన పెద్దమనిషి పాత్రలో ఉండగా నిర్లక్ష్యం చేయడంతోనే ఈ పరిస్థితికి వచ్చింది. ఇది కూడా రాజకీయ కుట్రగా అభివర్ణిస్తున్నారు జోగి రమేష్. ఇలా వైసిపి నేతలకు కుమారుల వల్ల తలవొంపులు వస్తుండడం మాత్రం నిజంగా ఆందోళన కలిగించే విషయమే.

# ఇంద్రకీలాద్రిపై శాకంబరీ మహోత్సవాల కోలాహలం


### 19వ సంవత్సరంలోకి అడుగుపెట్టిన శాకంబరీ ఉత్సవాలు

### - దేదీప్యమానంగా రూపుదిద్దుకుంటున్న దుర్గమ్మ సన్నిధి.

**హైదరాబాద్** : ఇంద్రకీలాద్రిపై వేంచేసియున్న జగన్మాత శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి సన్నిధిలో ప్రతి ఏటా అత్యంత వైభవంగా నిర్వహించే "శాకంబరీ ఉత్సవాలు" సోమవారం ప్రారంభం అయ్యాయి. మూడు రోజుల పాటు శాస్త్రోక్తంగా నిర్వహించేందుకు దేవస్థాన యంత్రాంగం అన్ని ఏర్పాట్లూ పూర్తి చేసింది. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వహణాధికారి వి.కె. శీనా నాయక్ ఉత్సవాల వివరాలను వెల్లడించారు.ప్రకృతి స్వరూపిణి అయిన శ్రీ అమ్మవారికి ప్రకృతిలో లభించే వివిధ రకాల కూరగాయలు, ఆకుకూరలు మరియు పండ్లతో అలంకరించడమే శాకంబరీ ఉత్సవం. భూలోకంలో సకాలంలో వర్షాలు కురిసి, పాడిపంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలు మరియు రైతాంగం సుఖసంతోషాలతో జీవించాలని కాంక్షిస్తూ ఈ ఉత్సవాలను నిర్వహిస్తారు. ఈ ఉత్సవాలు 2007వ సంవత్సరంలో అప్పటి ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్.ఎస్. చంద్రశేఖర్ ఆజాద్ ఆధ్వర్యంలో ప్రారంభమయ్యాయి. అప్పట్లో దేవస్థాన అర్చక బృందం వరంగల్ భద్రకాళీ ఆలయంలో జరిగే క్రతువులు, శాస్త్ర ప్రమాణాలను పరిశీలించిన అనంతరం ఇంద్రకీలాద్రిపై ఈ సంప్రదాయాన్ని ప్రారంభించిచారు.నాటి నుండి నేటి వరకు గత 19 సంవత్సరాలుగా దుర్గమ్మ సన్నిధిలో ఈ శాకంబరీదేవి పూజలు నిరంతరాయంగా, వైభవంగా సాగుతున్నాయి. ఈ ఏడాది ఎల్ నినో (జుశ్రీ చీఅశీ) ప్రభావం వల్ల వర్షాలు లేక మార్కెట్లో కూరగాయల లభ్యత తక్కువగా ఉన్నప్పటికీ, దేవస్థాన సిబ్బంది ప్రత్యేక బృందాలుగా ఏర్పడి వివిధ ప్రాంతాలకు వెళ్లి రైతులు, వ్యాపారుల నుండి విరాళాలు సేకరించారు. ఆదివారం సాయంత్రం నాటికే సుమారు 32 టన్నుల కూరగాయలు, ఆకుకూరలు ఇంద్రకీలాద్రికి చేరుకున్నాయి. దీనికి తోడు విజయవాడ కేదారేశ్వర పేట హోల్సేల్ పండ్ల మార్కెట్ నుండి ఈరోజు రాత్రికి మరో 4 టన్నుల పండ్లు విరాళంగా రానున్నాయి. రైతులు ఎంతో శ్రమతో అందించిన కూరగాయలు, పండ్లు ఆలయం వెలుపల అలంకరణల వల్ల వృథా కాకుండా దేవస్థానం ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటోంది. ఇప్పటికే శాస్త్రోక్తంగా కాయగూరల దండలను సిద్ధం చేశామని, ప్రాంగణమంతా అత్యంత శోభాయమానంగా తీర్చిదిద్దుతున్నామని ఈవో వివరించారు. ఈ మహోత్సవాలు జరిగే ఈ మూడు రోజులలోనూ అమ్మవారి దర్శన సమయాలు సాధారణ రోజుల్లో మాదిరిగానే యథావిధిగా కొనసాగుతాయని, దర్శన సమయాలలో ఎటువంటి మార్పులు ఉండవని ఈవో శీనా నాయక్ స్పష్టం చేశారు.

దేవస్థానం ధర్మకర్తలమండలి చైర్మన్ బొర్రా రాధాకృష్ణ (గాంధీ ), సభ్యులు, దేవస్థానం సిబ్బంది సమన్వయంతో ముందుకు సాగుతున్నామని,ఈ పవిత్ర ఉత్సవాలలో భక్తులందరూ పాల్గొని అమ్మవారి కృపాకటాక్షాలు పొందాల్సిందిగా ఈవో కోరారు

# వైసీపీ ఏం చేసిందో... మనం ఏం చేస్తున్నామో చెప్పండి!: చంద్రబాబు



**హైదరాబాద్ :** త్వరలోనే రానున్న స్థానిక సంస్థల ఎన్నికలపై టీడీపీ అధినేత, ఏపీ సీఎం చంద్రబాబు దృష్టి పెట్టారు. ఈ క్రమంలో ఆదివారం వర్చు వల్ విధానంలో పార్టీ నాయకులు, ఎమ్మెల్యేలు, ఎంపీలతో ఆయన చర్చించారు. త్వరలో ప్రారంభమయ్యే 'ఇంటింటికీ కూటమి' పేరుతో నిర్వహించే కార్యక్రమానికి సంబంధించి పలు కీలక విషయాలపై ఆయన దిశానిర్దేశం చేశారు. ప్రతి ఇంటికీ నాయకులు కార్యకర్తలు వెళ్లాలని తేల్చి చెప్పారు. కూటమి ప్రభుత్వం ఈ రెండు సంవత్సరాల కాలంలో ఏం చేసిందో వివరించాలని సూచించారు. అంతేకాదు.. ప్రతి ఇంట్లో ఎంత మందికి ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు అందుతున్నాయో జాబితాను తీసుకుని మరీ వివరించాలన్నారు.

**సమస్యలపై..**

ప్రతి ఇంటికీ వెళ్లిన సమయంలో ప్రజల నుంచి అనేక సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉందని చంద్రబాబు చెప్పారు. అయితే.. ఎక్కడా వివాదాలకు, వాగ్వాదాలకు అవకాశం లేకుండా ప్రజలకు అన్నీ వివరించాలన్నారు. ప్రధానంగా గత ప్రభుత్వం చేసిన అప్పుల కారణంగా ఆర్థిక పరిస్థితి ఇబ్బందిగా ఉందన్న విషయాన్ని ప్రజలకు చేరవేయాలన్నారు. అయినప్పటికీ.. ప్రభుత్వం చేస్తున్న మంచిని వివరించాలన్నారు. అలానే పెట్టుబడులు, ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పన, ఇతర సంక్షేమ పథకాల అమలు తీరును కూడా ఇంటింటికీ వెళ్లి వివరించాలని దిశానిర్దేశం చేశారు. ఈ విషయంలో సహనం, ఓర్పుతో నాయకులు వ్యవహరించాలని సూచించారు.

**ప్రతి ఇంటికీ 15 నిమిషాలు..**

ప్రతి ఇంటికీ 15 నిమిషాల చొప్పున సమయం కేటాయించాలని చంద్రబాబు సూచించారు. ఎమ్మెల్యే లేదా ఎంపీ.. ఇతర నాయ కులు కలిసి వెళ్లాలని.. ప్రభుత్వం చేస్తున్న సంక్షేమాన్ని పుస్తకాలు లేదా కరపత్రాలతో వివరించాలన్నారు. 15 నిమిషాల వ్యవధిలో ఆ కుటుంబంలోని ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరించాలని కూడా సూచించారు. ఎవరైనా ఇబ్బందులు ప్రస్తావిస్తే.. వాటిని పరిష్కరించేందుకు వీలుగా వినతి పత్రాలు తీసుకోవాలన్నారు. అలాగే, ప్రభుత్వంపై ఎవరైనా విమర్శలు చేసినా.. దాని వెనుక ఉన్న కారణాలు తెలుసుకుని వివరణ ఇవ్వాలని.. ఎదురు దాడి చేయడం, మాటలతో మభ్యపెట్టడం, ఆగ్రహం వ్యక్తం చేయడంవంటివి చేయరాదని పేర్కొన్నారు.

**ప్రతి ఒక్కరినీ..**

ప్రతి ఒక్క నాయకుడు ఎంత మందిని కలుస్తున్నారు? ఎన్ని ఇళ్లకు వెళ్తున్నారు? అనే విషయాలను ఐటీడీపీ ప్రత్యేకంగా గమనిస్తుందని చంద్రబాబు చెప్పారు.

మంత్రులు, ఎమ్మెల్యేలు.. నాయకులు తాము వెళ్లిన ఇళ్లు, కలిసి న కుటుంబాల వివరాలను తక్షణమే మై టీడీపీ యాప్‌లో నిక్షిప్తం చేయాలని కూడా చంద్రబాబు సూచించారు. అలానే కూటమి పార్టీలను కూడా కలుపుకొని వెళ్లాలన్నారు. స్థానిక సంస్థల్లో విజయమే పరమావధిగా ముందుకు సాగాలన్న చంద్రబాబు.. ఈ సమయంలో వైసీపీ పాలనకు.. కూటమి ప్రభుత్వ పాలనకు పోల్చి వివరించాలని కూడా తెలిపారు. దీనిని ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నట్టు వివరించారు.

## లాఠీకి కూడా లిమిట్ ఉంది నాయనా... కేంద్రానికి సుప్రీం కోర్టు బిగ్ షాక్



ప్రశ్నిస్తే 'లాఠీ'లతో వెల్‌కమ్ చెప్పే కొత్త పాఠ్యాంశానికి సుప్రీంకోర్టు పెద్ద బ్రేక్ వేసింది. ప్రజాస్వామ్యంలో సమాధానాలు చెప్పాలి కానీ, పోలీసుల చేతులకు పని చెప్పకూడదని పరోక్షంగా గట్టి క్లాసే తీసుకుంది. ఈ మధ్య దేశంలో పరీక్షలు రాయడం కంటే పరీక్షల అక్రమాలపై 'నిరసనలు' తెలపడమే పెద్ద పరీక్షగా మారిపోయింది. నీట్ అక్రమాలపై ప్రశ్నిస్తూ.. విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని కోరుతూ ఢిల్లీ వీధుల్లోకి వచ్చిన విద్యార్థులకు కేంద్రం అద్భుతమైన "స్వాగతం" పలికింది. అదేనండీ... 'సంసద్ చలో' అని విద్యార్థులు పిలుపునిస్తే 'లాఠీలతో చలో' అంటూ పోలీసులు తమ బాధ్యతను అత్యంత "శ్రద్ధగా" నెరవేర్చారు. బాష్పవాయువులు, లాఠీ దెబ్బలు... అబ్బో.. విద్యార్థులకు ప్రజాస్వామ్యం గురించి ప్రాక్టికల్ గా పాఠం చెప్పేశారు. పోలీసుల 'అతిప్రేమ'పై సుప్రీంకోర్టు తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. ఈ వ్యవహారంపై విచారణ జరుపుతూ... "శాంతియుతంగా నిరసన తెలిపే హక్కు రాజ్యాంగం ఇచ్చింది, మీ లాఠీలు ఇచ్చింది కాదు" అంటూ గట్టిగా కౌంటర్ ఇచ్చింది.

లాఠీకి కూడా లిమిట్ ఉంటుంది. ప్రశాంతంగా నిరసన తెలుపుతుంటే లాఠీఛార్జ్ చేయడమేంటని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. ఆధారాలు భద్రపరచాలని.. సీసీటీవీ ఫుటేజ్, పోలీసుల బాడీ కెమెరా రికార్డింగ్‌లు దాచిపెట్టకండి.. బయటకు తీయండని కోరింది. దెబ్బలు తిన్న నిరసనకారులకు తగిన పరిహారం అందించాల్సిందేనని స్పష్టం చేసింది.

**సోషల్ మీడియా 'ట్రెండింగ్' కామెంట్స్**

మన దేశంలో ఒక సమస్య వస్తే పరిష్కార మార్గం చాలా సింపుల్ గా మారిపోయిందని నెటిజన్లు సెటైర్లు వేస్తున్నారు. సమస్య వస్తే మన వ్యవస్థ ఇచ్చే 'స్టెప్ బై స్టెప్' సొల్యూషన్ రోడ్డుపై బారికేడ్లు పెట్టడం.. విద్యార్థులపై లాఠీలు ఝుళిపించడం.. లాఠీ విరిగినా సమస్య తీరకపోతే... సుప్రీంకోర్టు జోక్యం చేసుకోవడం.. "ప్రజాస్వామ్యంలో ప్రశ్నిస్తే సమాధానం రావాలి గానీ, బాష్పవాయువు గోళాలు రావడం ఏంటి సామీ? ఇది ఏ కొత్త సిలబస్‌లో ఉందో విద్యాశాఖే చెప్పాలి.ప్రభుత్వాలు విమర్శలను భరించాలి.. ప్రజాస్వామ్యానికి 'లాఠీ' ఫస్ట్ ర్యాంక్ కాదు... 'సమాధానం' ఇచ్చే ధైర్యమే ఫస్ట్ ర్యాంక్ తెచ్చిపెడుతుంది. ఇప్పటికైనా మన 'లాఠీ రాయుళ్ళు' సుప్రీం మాట వింటే మంచిది.

## బొండా ఉమా వ్యవహారం ముదురుతోంది.. టీడీపీలో ఏం జరుగుతోంది?




విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే బొండా ఉమా వ్యవహారం హాట్ టాపిక్ అవుతోంది. వైసీపీకి చెందిన మాజీ మంత్రి అంబటి రాంబాబుతో వేదిక పంచుకోవడమే కాకుండా, పార్టీలో కాపులను పట్టించుకోవడం లేదన్న వ్యాఖ్యలతో ఎమ్మెల్యే ఉమాపై పార్టీ సీరియస్ అయిన విషయం తెలిసిందే. ఆయన నుంచి వివరణ తీసుకోవాల్సిందిగా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, మంత్రి నిమ్మల రామానాయుడును అధినేత చంద్రబాబు ఆదేశించారు. దీనిపై మీడియాలో పెద్ద ఎత్తున ప్రచారం జరిగింది. అయితే ఈ విషయంపై మీడియా ముఖంగా స్పందించిన ఎమ్మెల్యే బొండా ఉమా ఎదురు ప్రశ్నలతో అధిష్టానానికి సవాల్ విసురుతున్న సంకేతాలు పంపుతున్నారని పరిశీలకులు భావిస్తున్నారు.ఎమ్మెల్యే బొండా నుంచి వివరణ తీసుకోవాల్సిందిగా అధిష్టానం ఆదేశించిందని చెబుతుండగా, ఇంతవరకు తనను ఎవరూ వివరణ అడగలేదని ఎమ్మెల్యే బొండా వ్యాఖ్యానిస్తున్నారు. ఇదే సమయంలో అధిష్టానాన్ని ధిక్కరించేలా ఆయన వేస్తున్న ప్రశ్నలు హీట్ పుట్టిస్తున్నాయి. తాను వైసీపీ నిర్వహించిన కార్యక్రమానికి వెళ్లలేదని చెబుతూ, జనసేన మాజీ నేత దాసరి రాము నిర్వహించిన మాజీ మంత్రి ముద్రగడ సంస్మరణ కార్యక్రమానికి మాత్రమే వెళ్లానని, అక్కడ మాజీ మంత్రి అంబటి కనిపిస్తే మర్యాద కోసం మాట్లాడానని అంటున్నారు. ఇదే సమయంలో రాజమండ్రిలో వైసీపీకి చెందిన మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా నిర్వహించిన సభకు టీడీపీ నేతలు జ్యోతుల నెహ్రూ, వంగవీటి రాధాకృష్ణ వెళ్లిన విషయాన్ని గుర్తు చేస్తున్నారు. వారికి లేని అభ్యంతరం తనకు ఎందుకు చెబుతున్నారని ప్రశ్నించడమే కాకుండా వారికి వివరణ అడుగుతారా? అంటూ అధిష్టానాన్ని ఎమ్మెల్యే నిలదీస్తున్నారు.అంతేకాకుండా ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ కూడా వైసీపీకి చెందిన మాజీ మంత్రి బొత్సతో గతంలో మాట్లాడిన విషయాన్ని ఎమ్మెల్యే ఎత్తిచూపుతున్నారు. ఎవరి విషయంలో లేని వివాదాలు తనకే ఎందుకంటూ ఎమ్మెల్యే వేస్తున్న ప్రశ్నలు పార్టీలో హాట్ టాపిక్ అవుతున్నాయి. కాపు నేతలు అంతా ఒక్కటయ్యే సమయం వచ్చిందని, పార్టీలకు అతీతంగా కాపులు ఏకమవుతామని ఎమ్మెల్యే చేస్తున్న వ్యాఖ్యలు సైతం రెచ్చగొట్టేవిగా ఉన్నాయని అంటున్నారు. ఆయన వ్యవహారశైలి, మాట్లాడుతున్న విధానం గమనిస్తే పార్టీతో ఢీకొట్టేందుకే ఎమ్మెల్యే సిద్ధమవుతున్నారని అభిప్రాయపడుతున్నారు.2019 ఎన్నికల్లో పార్టీ ఓడిపోవడానికి ముద్రగడే కారణమంటూ ఎమ్మెల్యే వ్యాఖ్యానించడంతో మొదలైన రగడ ఎక్కడి వరకు దారితీస్తుందో అర్థం కావడం లేదని అంటున్నారు. కొన్నాళ్లుగా పార్టీ విషయంలో ఎమ్మెల్యే అసంతృప్తిగా ఉన్నారని చెబుతున్నారు. సమయం చూసుకుని తన వైఖరి బయటపెడతామనే ఆలోచనకు వచ్చిన ఆయన మాజీ మంత్రి ముద్రగడ సంస్మరణ వేదికగా పార్టీపై తిరుగుబాటుకు రెడీ అయ్యారని అంటున్నారు. అయితే టీడీపీ అధిష్టానానికి అత్యంత సన్నిహితుడిగా మెలిగిన ఎమ్మెల్యే ఒక్కసారిగా ఇలా ఎందుకు మాట్లాడుతున్నారనేది అంతుచిక్కడం లేదు.

# యాంటీ-పేపర్ లీక్ బిల్లుపై మంగళవారమే చర్చ

పబ్లిక్ పరీక్షల్లో అక్రమాల నిరోధానికి రూపొందించిన చట్ట సవరణ బిల్లును కేంద్ర ప్రభుత్వం సోమవారం లోక్‌సభలో ప్రవేశపెట్టింది. నీట్ ప్రశ్నపత్రం లీకేజీపై జరిగిన ఆందోళనల్లో విద్యార్థులపై లాఠీఛార్జ్ చేసినందుకు హోంమంత్రి అమిత్ షా క్షమాపణలు చెప్పాలంటూ విపక్షాలు నినాదాల మధ్య బిల్లును సభ ముందుకు తీసుకొచ్చింది. అయితే విపక్షాల నిరసనలతో ఎలాంటి చర్చ జరగనుండానే ఉభయ సభలు మంగళవారానికి వాయిదా పడ్డాయి. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా అధికార, విపక్ష సభ్యులతో చర్చించి సయోధ్య కుదిర్చారు. దీనితో మంగళవారం లోక్‌సభలో ఈ బిల్లుపై చర్చ జరిగే అవకాశం కనిపిస్తోంది.

పబ్లిక్ పరీక్షల ప్రశ్నపత్రాలను లీక్ చేసే వారిని కఠినంగా శిక్షించడమే లక్ష్యంగా కేంద్రం పరీక్షల్లో అక్రమాల నిరోధక చట్ట సవరణ బిల్లును లోక్ సభలో ప్రవేశపెట్టింది. విపక్ష సభ్యుల ఆందోళన మధ్య కేంద్రమంత్రి జితేంద్రసింగ్ బిల్లును సభలో ప్రవేశపెట్టారు. పేపర్ లీకేజీలు, పరీక్షల అక్రమాలపై ఉక్కుపాదం మోపేలా చట్టంలో కీలక సవరణలు ప్రతిపాదించినట్లు తెలిపారు. అయితే విపక్షాలు నిరసన కొనసాగించడం వల్ల చర్చ సాధ్యపడలేదు. ఈ క్రమంలో సభ మొదట 12 గంటలకు తర్వాత 2గంటలకు వాయిదా పడింది. తిరిగి సమావేశమైన తర్వాత కూడా విపక్షాలు ఆందోళన కొనసాగించగా స్పీకర్ అధికార, విపక్ష సభ్యులకు 3 గంటలు సమయం ఇచ్చారు. విభేదాలు పరిష్కరించుకోవాలని కోరుతూ సభను సాయంత్రం ఐదు గంటలకు వాయిదా వేశారు. అయితే తిరిగి సమావేశమైనా పరిస్థితిలో మార్పు లేకపోవడం వల్ల సభ మంగళవారానికి వాయిదా పడింది.

రాజ్యసభలోనూ ఇదే పరిస్థితి కనిపించింది. నీట్ ప్రశ్నపత్రం లీకేజీపై ఆందోళన చేసిన విద్యార్థులపై లాఠీఛార్జ్ పై చర్చ జరగాలని విపక్షాలు పట్టుబట్టాయి. వారి నిరసనల మధ్య సభ మూడు సార్లు వాయిదా పడింది. మధ్యాహ్నం 3 గంటల



సమయంలో బిల్లును సభలో ప్రవేశపెట్టి చర్చించేందుకు సభ్యులు సహకరించాలని రాజ్యసభ ఉపాధ్యక్షుడు హరివంశ్ సింగ్ కోరినప్పటికీ విపక్ష సభ్యులు ఆందోళన కొనసాగించారు. ఈ క్రమంలో సభ సాయంత్రం 5గంటల 15 నిమిషాలకు వాయిదా పడింది. తిరిగి సమావేశమైన తర్వాత

చర్చకు సహకరించాలని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు విపక్షాలను మరోసారి కోరారు.

"పబ్లిక్ ఎగ్జామినేషన్స్‌లో అక్రమాల నిరోధానికి అత్యంత కీలకమైన బిల్లును తీసుకొచ్చాం. ఈ బిల్లుపై చర్చ కోసం నిన్న కోరాను. ఇవాళ ఉదయం నుంచి అభ్యర్థిస్తూనే ఉన్నాను. కానీ మీరు (విపక్షాలు)వ్యతిరేకిస్తున్నారు. మళ్లీ కాంగ్రెస్ వాళు బయటకు వెళ్లి సభలో మమ్మల్ని మాట్లాడనియ్యడం లేదని చెబుతున్నారు. నేను చేతులు జోడించి కోరుతున్నా, మీరు సభలో మాట్లాడండి. కానీ మీరేమో మాట్లడడం లేదు. ఇదేం పద్ధతి?" అని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు అన్నారు. అయితే విద్యార్థులపై లాఠీఛార్జ్ విషయంలో హోంమంత్రి ప్రకటన చేయాలని విపక్ష నేత మల్లిఖార్జున ఖర్గే డిమాండ్ చేశారు. "చర్చకు మేమేమీ భయపడడం లేదు. చర్చకు సిద్ధంగా ఉన్నాం. కానీ హోంమంత్రి సభకు వచ్చి ప్రకటన చేయాలి. లాఠీఛార్జ్ చేసి విద్యార్థులను చావగొట్టారు. దీనిపై సమాధానం చెప్పాలి" అని మల్లికార్జున ఖర్గే అని అన్నారు. దీని తర్వాత ఉపాధ్యక్షుడు హరివంశ్ సభను మంగళవారానికి వాయిదా వేశారు.

అయితే లోక్‌సభలోని అన్నిపక్షాలతో సమావేశమైన స్పీకర్ ఓంబిర్లా అత్యంత కీలకమైన బిల్లుపై చర్చకు సహకరించాలని కోరారు. యాంటీ పేపర్ లీక్ బిల్లుపై మంగళవారం చర్చ

చేపట్టేందుకు అన్నిపక్షాలు అంగీకరించినట్లు పార్లమెంటు వర్గాలు తెలిపాయి.

**ఈ బిల్లులో ఏముంది?**

ఈ ప్రతిపాదిత బిల్లు ప్రకారం, పరీక్షల్లో అక్రమ పద్ధతులను అవలంబిస్తే కనీసం 5 ఏళ్ల నుంచి గరిష్ఠంగా 10 ఏళ్ల వరకు జైలు శిక్ష విధించేలా చట్టంలో మార్పులు ప్రతిపాదించారు. జరిమానాను రూ.10 లక్షల నుంచి రూ.50 లక్షలకు పెంచేందుకు ప్రతిపాదన చేశారు. సర్వీస్ ప్రొవైడర్స్‌కి విధించే జరిమానాను రూ.1కోటి నుంచి రూ.5 కోట్లకు పెంచుతూ నిబంధన చేర్చారు. పరీక్షల నుంచి సర్వీస్ ప్రొవైడర్స్‌ని నిషేధించే కాలాన్ని 4 ఏళ్ల నుంచి 8 ఏళ్లకు పొడిగిస్తూ ప్రతిపాదనలు చేశారు. ఒక వేళ నేరం రుజువైతే, కంపెనీ డైరెక్టర్లు లేదా ఉన్నతాధికారులకు కనీసం 5 ఏళ్ల జైలు శిక్ష, రూ.5 కోట్ల వరకు జరిమానా విధించనున్నారని తెలుస్తోంది.

# అలా జరగకపోతే దేశవ్యాప్తంగా మళ్లీ ఆందోళనలు చేపడతాం

నీట్ ఆందోళనల సందర్భంగా కేంద్ర ప్రభుత్వంతో కుదిరిన ఒప్పందాన్ని ఉల్లంఘించారని ఆరోపిస్తూ కాక్రోచ్ జనతా పార్టీ (జజీూ) కేంద్ర ప్రభుత్వానికి మరోసారి వార్నింగ్ ఇచ్చింది. విద్యార్థులపై నమోదైన కేసుల్ని వెంటనే ఉపసంహరించుకోవాలని, అరెస్ట్ చేసిన వారిని విడుదల చేయాలని డిమాండ్ చేసింది. లేనిపక్షంలో మళ్లీ దేశవ్యాప్తంగా నిరసనలకు దిగుతామని హెచ్చరించింది. సోమవారం రోజు ఎక్స్ (ట్విట్టర్) వేదికగా పార్టీ ప్రతినిధి ఆశుతోష్ రాంకా- బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్‌లను ఉద్దేశించి పోస్ట్ చేశారు. నిరసనకారులపై ఎలాంటి పోలీసు చర్యలు తీసుకోబోమని ప్రభుత్వం ఇచ్చిన హామీని పాటించడం లేదని ఆరోపించారు.

బిహార్, బెంగాల్‌లో వందల మంది విద్యార్థుల్ని అరెస్ట్ చేశారని, దిల్లీ సహా ఇతర రాష్ట్రాల్లో ఆందోళనకు మద్దతు ఇచ్చిన వాలంటీర్లను పోలీసులు వేధిస్తున్నారని రాంకా ట్వీట్ చేశారు. నిరసనకారులపై రిజిస్టర్ అయిన అన్ని ఎఫ్ఐఆర్‌లను వెంటనే రద్దు చేయాలని, ఇప్పటికే అదుపులోకి తీసుకున్న విద్యార్థుల్ని విడుదల చేయాలని అన్నారు. ఇంకా భవిష్యత్తులో కూడా కొత్త కేసులు నమోదు చేయబోమని లిఖిత పూర్వక హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

అనంతరం మీడియాతో మాట్లాడిన రాంకా- జులై 25న మంత్రులు జేపీ నడ్డా, జితేంద్ర సింగ్‌తో జరిగిన మూడో విడత చర్చల్లో కీలక ఒప్పందం కుదిరిందని వెల్లడించారు. జంతర్ మంతర్ నిరసనలు, జులై 20న జరిగిన ఆందోళనతో పాటు దేశవ్యాప్తంగా జరిగిన నిరసనలకు సంబంధించి నిరసనకారులు, నిర్వాహకులపై నమోదైన అన్ని ఎఫ్ఐఆర్‌లను ఉపసంహరించుకోవాలన్న ప్రతిపాదనకు ప్రభుత్వం అంగీకరించిందన్నారు. భవిష్యత్తులో కూడా కొత్త కేసులు నమోదు చేయబోమని హామీ ఇచ్చిందన్నారు.

ఈ ఒప్పందానికి సంబంధించిన డ్రాఫ్ట్ పేపర్లను తాము ఇప్పటికే జేపీ నడ్డా, జితేంద్ర సింగ్‌కు అందజేశామని, మంగళవారం నాటికి ప్రభుత్వం కూడా లిఖితపూర్వక ఒప్పందం ప్రతిని అందిస్తామని చెప్పిందని ఆశుతోష్ రాంకా అన్నారు. ఇరు పక్షాల న్యాయవాదులు పరిశీలించిన తర్వాత తుది ఒప్పందం ఖరారవుతుందని చెప్పారు. మంగళవారం లోపు ప్రభుత్వం లిఖితపూర్వక ఒప్పందాన్ని అందించకపోతే, వివిధ రాష్ట్రాల్లో అదుపులోకి తీసుకున్న విద్యార్థులు, యువతను విడుదల చేయకుంటే కాక్రోచ్ జనతా పార్టీ మళ్లీ దేశవ్యాప్తంగా ఆందోళనలు ప్రారంభించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఇదిలా ఉండగా పార్లమెంటులో కూడా ఈ అంశం ప్రతిధ్వనించింది. బిహార్‌లో విద్యార్థులపై పోలీసుల చర్యలు, కాల్పుల ఆరోపణలపై సమాజ్‌వాదీ పార్టీ, కాంగ్రెస్ సభ్యులు కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కేంద్ర హోం శాఖ



మంత్రి అమిత్ షా దీనికి వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

**న్యాయసహాయం కోసం ఆన్‌లైన్ ఎయిడ్ ఫండ్!**

నీట్ పేపర్ లీక్ అంశంపై ఆందోళన ముగిసిన తర్వాత కూడా విద్యార్థులపై కేసులు నమోదు చేసే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేసిన సీజేపీ కీలక నిర్ణయం తీసుకుంది. నిరసనల్లో పాల్గొన్న విద్యార్థులు, నిర్వాహకులకు న్యాయ సహాయం అందించేందుకు ప్రజల విరాళాలతో ఆన్‌లైన్ లీగల్ ఎయిడ్ ఫండ్ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించింది. గతంలో జరిగిన పలు ఉద్యమాల్లో నిరసనలు ముగిసిన తర్వాత పలువురిని లక్ష్యంగా చేసుకొని, తప్పుడు కేసులు పెట్టిన ఘటనలు జరిగాయని సీజేపీ ప్రధాన ప్రతినిధి సౌరవ్ దాస్ అన్నారు. అదే పరిస్థితి మళ్లీ తలెత్తే అవకాశం ఉందనే అనుమానంతో ఉద్యమాన్ని విరమించే ముందు, తర్వాత కూడా సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ సలహాలు తీసుకున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా వారికి న్యాయ సహాయం అందించేందుకు తాను రూ. 1 కోటి విరాళం ఇస్తున్నట్లు ప్రకటించారు కపిల్ సిబల్. దేశవ్యాప్తంగా న్యాయవాదులు కూడా ముందుకొచ్చి విద్యార్థులకు న్యాయ సహాయం అందించాలని పిలుపునిచ్చారు.

**ఫాస్ట్‌ట్రాక్ కోర్టులో తొలి విచారణ వాయిదా**

నీట్- యూజీ 2026 పేపర్ లీక్ కేసు విచారణ కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక ఫాస్ట్‌ట్రాక్ కోర్టులో తొలి విచారణ సోమవారం వాయిదా పడింది. ఈ కేసులో సీబీఐ తరఫున న్యాయవాది ఎవరూ హాజరుకాకపోవడంతో న్యాయస్థానం విచారణను ఆగస్ట్ 3 కు వాయిదా వేస్తూ, తదుపరి విచారణకు తప్పనిసరిగా పబ్లిక్ ప్రాసిక్యూటర్‌ను నియమించాలని ఆదేశించింది. ఈ పరిణామంపై కాంగ్రెస్, కేంద్ర ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించింది. కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేష్ మాట్లాడుతూ- 'పేపర్ లీక్ కేసుల్ని వేగంగా విచారించేందుకు ఫాస్ట్‌ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేశామని కేంద్రం చెబుతుంటే, తొలి విచారణకే సీబీఐ న్యాయవాది హాజరుకాకపోవడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం.' అని అన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో కేంద్రం పేపర్ లీక్‌లపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని ఎలా చెప్పగలదని ప్రశ్నించారు.

**జంతర్ మంతర్ వద్ద విద్యార్థుల సందడి!**

మరోవైపు జంతర్ మంతర్ దగ్గర 36 రోజుల పాటు సాగిన సీజేపీ విద్యార్థుల నిరసనల తర్వాత అక్కడ పరిస్థితులు క్రమంగా సాధారణ స్థితికి చేరుకుంటున్నాయి. నిరసన శిబిరాలు తొలగించినప్పటికీ, ఆందోళనలు జరిగిన ప్రదేశాన్ని చూసేందుకు దిల్లీతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి విద్యార్థులు, యువత అక్కడికి వస్తున్నారు. కొందరు సెల్ఫీలు తీసుకుంటుండగా, మరికొందరు సోషల్ మీడియాలో చూసిన ప్రదేశాన్ని ప్రత్యక్షంగా చూడాలని వచ్చినట్లు చెబుతున్నారు. ఇదే సమయంలో జంతర్ మంతర్ వద్ద కొత్త నిరసనలు కూడా ప్రారంభమయ్యాయి. గోర్ఖాలాండ్ రాష్ట్ర ఏర్పాటు కోసం గోర్ఖాలాండ్ రాష్ట్రీయ మంచ్ కార్యకర్తలు ఆందోళన చేపట్టారు. మరోవైపు మహిళలకు పార్లమెంటులో 33 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని మరో మహిళా సంఘం కూడా నిరసనలు కొనసాగిస్తోంది.

## భారత కరెన్సీపై పదేళ్ల ఆంక్షలకు తెర



భారత కరెన్సీ వినియోగంపై నేపాల్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. దాదాపు పదేళ్లుగా కొనసాగుతున్న ఆంక్షలను సడలిస్తూ, రూ. 200, రూ. 500 విలువైన భారత కరెన్సీ నోట్లను దేశంలోకి తీసుకురావడానికి, తీసుకెళ్లడానికి అనుమతించింది. భారతీయులు, నేపాలీ పౌరులు ఇరు దేశాల మధ్య ప్రయాణించేటప్పుడు రూ. 25,000 పరిమితికి లోబడి ఈ నోట్లను తమ వెంట ఉంచుకోవచ్చని స్పష్టం చేసింది. ఈ నిర్ణయంతో 2016లో భారత్ చేపట్టిన నోట్ల రద్దు అనంతరం విధించిన నిబంధనలకు తెరపడినట్లయింది. నేపాల్ రాష్ట్ర బ్యాంక్ (ఎన్ఆర్‌బీ) ఈ మేరకు ఒక అధికారిక ప్రకటనను తిరిగి జారీ చేసింది. 2016 నవంబర్ 9 తర్వాత ముద్రించిన కొత్త రూ. 200, రూ. 500 నోట్లకు మాత్రమే ఈ నిబంధన వర్తిస్తుందని స్పష్టం చేసింది. నోట్ల రద్దుకు ముందు చెలామణిలో ఉన్న పాత రూ. 500, రూ. 1,000 నోట్లపై నిషేధం యథావిధిగా కొనసాగుతుందని పేర్కొంది. వాస్తవానికి ఈ నిబంధనలు ఫిబ్రవరి 11నే నేపాల్ గెజిట్‌లో ప్రచురితమైనప్పటికీ, అమలులో స్పష్టత కోసం కేంద్ర బ్యాంక్ మరోసారి ఈ ప్రకటన విడుదల చేసింది. ఈ మార్పులపై ఎన్ఆర్‌బీ ప్రతినిధి గురు ప్రసాద్ పౌడెల్ మాట్లాడుతూ.. నేపాల్ పౌరులు భారత్ నుంచి మాత్రమే ఈ కరెన్సీని దేశంలోకి తీసుకురావాలని, అలాగే నేపాల్ నుంచి భారత్‌కు తప్ప మరే ఇతర దేశానికీ తీసుకెళ్లరాదని స్పష్టం చేశారు. ఈ తాజా నిర్ణయంతో ఇరు దేశాల మధ్య వాణిజ్యం, వ్యాపారం, పర్యాటకం మరింత సులభతరం కానుంది. ముఖ్యంగా నేపాలీ వ్యాపారులు, భారత పర్యాటకులకు ఇది ఎంతో ప్రయోజనం చేకూర్చనుంది. భారత్, నేపాల్ మధ్య స్వేచ్ఛాయుత సరిహద్దు ఉండటంతో పాటు ప్రజల మధ్య, వాణిజ్యపరంగా బలమైన సంబంధాలు ఉన్నాయి. భారత్, నేపాల్‌కు అతిపెద్ద వాణిజ్య భాగస్వామి. నోట్ల రద్దు తర్వాత కేవలం రూ. 100, అంతకంటే తక్కువ విలువైన నోట్లను మాత్రమే అనుమతించడంతో ప్రయాణికులు, వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇప్పుడు మొత్తం నగదు పరిమితి రూ. 25,000గా ఉన్నప్పటికీ, అధిక విలువ కలిగిన నోట్లను అనుమతించడం వల్ల సరిహద్దుల్లో నగదు లావాదేవీలు సులభతరం కానున్నాయి. ఇతర విదేశీ కరెన్సీల విషయంలో ఎటువంటి డిక్లరేషన్ లేకుండా 5,000 డాలర్ల వరకు దేశంలోకి తీసుకువచ్చే నిబంధన యథాతథంగా కొనసాగుతుంది.

# రెండు వారాల్లోగా సమగ్ర నివేదిక సమర్పించాలి



అయోధ్య రామాలయంలో విరాళాల చోరీ ఆరోపణలపై విచారణ సందర్భంగా సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ ఘటనపై రెండు వారాల్లోగా సమగ్ర నివేదిక సమర్పించాలని ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఆదేశించింది. ఐజీ ఎస్.కిరణ్? నేతృత్వంలో నలుగురు సభ్యుల బృందం విరాళాల దుర్వినియోగంపై దర్యాప్తు చేస్తోందని ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా ధర్మాసనం దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా జోక్యం చేసుకున్న సీజేఐ జస్టిస్ సూర్యకాంత్, సిట్‌లో ఐదో సభ్యుడిగా ఫోరెన్సిక్ ఆడిటర్‌ను కూడా చేర్చాలని ఆదేశించారు. విరాళాల నిధుల మళ్లింపు, రికార్డుల తనిఖీకి ఫోరెన్సిక్ నిపుణుడి అవసరం ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ వ్యవహారంపై దర్యాప్తును వేగవంతం చేయాలని సిట్‌ను ఆదేశించిన ధర్మాసనం, రెండు వారాల్లో దర్యాప్తు పురోగతిపై సమగ్ర నివేదిక సమర్పించాలని ఆదేశించింది. అయితే విరాళాల వివరాలను వెబ్‌సైట్‌లో పెట్టాలన్న పిటిషనర్ విజ్ఞప్తిని ధర్మాసనం తోసిపుచ్చింది. సిట్ ఇచ్చే నివేదిక ఆధారంగా తదుపరి చర్యలపై నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేసింది. తదుపరి విచారణ రెండు వారాలకు వాయిదా వేసింది. రాష్ట్ర ప్రభుత్వం తరఫున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా విచారణ సందర్భంగా సుప్రీంకోర్టుకు కీలక విషయాలు వెల్లడించారు. "మేము ఇన్?స్పెక్టర్? జనరల్ ఆఫ్? పోలీస్? కిరణ్? ఎస్? నేతృత్వంలో సిట్ ఏర్పాటు చేశాం. ఇందులో ఒక డిప్యూటీ ఇన్?స్పెక్టర్? జనరల్ (డీఐజీ), ఒక సీనియర్? సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్? (ఎస్?ఎస్?పీ), ఒక అడిషనల్ సూపరింటెండెంట్? ఆఫ్ పోలీస్? (ఏఎస్?పీ) ఉన్నారు. ఈ బృందంలో ఫోరెన్సిక్? ఆడిటర్?ను కూడా భాగం చేస్తాం. జులై 25న ఏర్పాటైన ఈ సిట్ ప్రస్తుతం ఈ? కేసును దర్యాప్తు చేస్తోంది " అని చెప్పారు. ఇక పిటిషనర్లలో ఒకరి తరఫున హాజరైన సీనియర్ అడ్వకేట్? దేవదత్? కామత్ తన వాదనలు వినిపిస్తూ, "ప్రజలు రూ.500, రూ.1000 నోట్లను విరాళాలుగా ఇచ్చారు. కానీ ఆ డబ్బు ట్రస్ట్?కు చేరలేదు. ట్రస్ట్?కు లభించిన మొత్తాన్ని వెబ్?సైట్?లో ఉంచితే, తమ డబ్బు ఎక్కడకు చేరిందో ప్రజలు తెలుసుకుంటారు. ఇదేమీ లిటిగేషన్? వ్యాజ్యం కాదు" అని అన్నారు. దీనిపై స్పందించిన న్యాయస్థానం సిట్?కు అన్ని వివరాలు పరిశీలించే అవకాశం ఉంటుందని, పైగా ప్రస్తుతానికి ఈ కేసును క్లోజ్ చేయడం లేదని పేర్కొంది. "ప్రస్తుతానికి మీరంతా సమస్యలను నోట్ చేసుకోండి. ఇప్పుడు మా పూర్తి దృష్టి దర్యాప్తుపైనే ఉంది. మనకు వేగవంతమైన, నాణ్యమైన దర్యాప్తు అవసరం. మీకు నివేదిక సమర్పించమని వారిని అడుగుతున్నాం. మిగిలిన విషయాలను మేము తర్వాతి దశలో నిర్ణయిస్తాం" అని బెంచ్? స్పష్టం చేసింది.

**రాజకీయం చేయొద్దు**

ఇంతకు ముందు అయోధ్య రామమందిర విరాళాల కేసుపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ కేసును రాజకీయం చేయవద్దని, కోర్టులు రాజకీయాలకు వేదిక కాదని స్పష్టం చేసింది. ఇది ఒక సాధారణ నేరమని, తాము సరైన మార్గంలో దర్యాప్తు జరిగేలా చూస్తామని తెలిపింది. కాగా, ఈ కేసు దర్యాప్తునకు యూపీ గవర్నమెంట్ ఓ సిట్?ను ఏర్పాటు చేసిందని, ప్రస్తుతం ఆ రాష్ట్ర పోలీసులు దానిపై క్షుణ్ణంగా దర్యాప్తు చేస్తున్నారని సుప్రీంకోర్టుకు సొలిసిటర్ జనరల్ వెల్లడించారు. దీనితో సుప్రీంకోర్టు తదుపరి విచారణను జులై 27కు వాయిదా వేసింది.

సీజేఐ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చీ, జస్టిస్? వి.మోహనాలతో కూడిన త్రిసభ్య ధర్మాసనం ఈ కేసుపై విచారణ చేసింది. ఈ సందర్భంగా అయోధ్య రామమందిర విరాళాల అక్రమాలపై విచారణ సిట్? చేయవచ్చా? అని ఉత్తరప్రదేశ్? ప్రభుత్వాన్ని సర్వోన్నత న్యాయస్థానం ప్రశ్నించింది. అంతకుముందు సొలిసిటర్ జనరల్ మెహతా మాట్లాడుతూ, కోర్టు గతంలో ఇచ్చిన ఆదేశాల మేరకు ఉత్తరప్రదేశ్? రాష్ట్ర ప్రభుత్వం స్టేటస్? రిపోర్టు దాఖలు చేసిందని తెలిపారు. "దర్యాప్తు కొనసాగుతోంది. ఇప్పటి వరకు 8 మందిని అరెస్టు చేశారు. నేను అంత కంటే ఎక్కువ వివరాలు వెల్లడించలేను" అని అన్నారు. దీనితో కేసును సిట్? దర్యాప్తు చేస్తోందా? అని కోర్టు ప్రశ్నించగా, "నిజానిజాలను తెలుసుకోవడానికి మాత్రమే సిట్? ఏర్పాటు చేశారు. ఇప్పుడు దీనిని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఇందులో ఒక నేరం జరిగిందని మాత్రమే సిట్? కనిపెట్టింది" అని తుషార్ మెహతా కోర్టుకు తెలిపారు.

## ఆకివీడు రామాలయానికి సుప్రీంకోర్టు గ్రీన్‌సిగ్నల్



పశ్చిమ గోదావరి జిల్లా ఆకివీడులో ప్రతిపాదిత రామాలయ నిర్మాణానికి న్యాయపరమైన అడ్డంకులు తొలగిపోయాయి. ఆలయ నిర్మాణాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేయడంతో నిర్మాణానికి మార్గం సుగమమైంది. జిల్లా కలెక్టర్ జారీ చేసిన నిరభ్యంతర పత్రం చట్టబద్ధమేనని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. ప్రభుత్వ స్థలంలో నిబంధనల మేరకు ఆలయ నిర్మాణం చేపట్టడంలో ఎలాంటి అభ్యంతరం లేదని పేర్కొంది. ఆలయ నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ దాఖలైన పిటిషన్‌లో బలం లేదని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. ప్రభుత్వ భూమిలో నిబంధనలకు అనుగుణంగా ఆలయం నిర్మించేందుకు అనుమతి ఇవ్వడంలో తప్పేమీ లేదని వెల్లడించింది. సుప్రీంకోర్టు తీర్పును స్థానికులు, భక్తులు స్వాగతించారు. ఆలయ నిర్మాణ పనులు ఇక వేగం పుంజుకునే అవకాశం ఉందని భావిస్తున్నారు. ఈ తీర్పు రామభక్తులకు ఆనందాన్ని కలిగించిందని పలువురు అభిప్రాయపడుతున్నారు. సుప్రీంకోర్టు తీర్పుపై ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు హర్షం వ్యక్తం చేశారు. "ఆకివీడులో రామాలయ నిర్మాణానికి సుప్రీంకోర్టు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఆలయ నిర్మాణానికి వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్‌ను కొట్టివేసింది. సత్యం గెలిచింది. ధర్మం గెలిచింది. శ్రీరాముడు గెలిచాడు. జై శ్రీరామ్" అంటూ 'ఎక్స్' వేదికగా స్పందించారు

## యుద్ధ విరామంతో దిగొచ్చిన చమురు ధరలు



అమెరికా-ఇరాన్ మధ్య వారాంతంలో సైనిక దాడులు నిలిచిపోవడంతో అంతర్జాతీయ ముడి చమురు ధరలు సోమవారం భారీగా తగ్గాయి. బ్యారెల్ బ్రెంట్ క్రూడ్ ధర ఏకంగా ఏడు శాతం మేర పడిపోగా, అమెరికా వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియట్ (డబ్ల్యూటీఐ) చమురు కూడా ఏడు శాతం వరకు తగ్గింది. దీంతో గత మూడు వారాలుగా కొనసాగిన భారీ ర్యాలీకి తాత్కాలిక బ్రేక్ పడింది. ఇరాన్ ఇకపై అమెరికా దాడులు జరగనంత వరకు తాము కూడా దాడులకు దిగబోమని సంకేతాలు ఇవ్వడంతో ఉద్రిక్తతలు తగ్గుతాయన్న అంచనాలు మార్కెట్‌లో పెరిగాయి. దీంతో బ్రెంట్ చమురు ధర బ్యారెల్‌కు సుమారు 91 డాలర్ల వద్దకు, డబ్ల్యూటీఐ ధర 85 డాలర్ల దిగువకు చేరింది. గత వారంలో హర్మూజ్, బాబ్ ఎల్ మండెబ్ జలసంధుల్లో సరఫరాలకు అంతరాయం ఏర్పడుతుందనే భయంతో బ్రెంట్ ధర 100 డాలర్ల మార్కును దాటిన విషయం తెలిసిందే. అయితే ప్రమాదం పూర్తిగా తొలగిపోలేదని మార్కెట్ నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఎర్ర సముద్రంలోని సౌదీ అరామ్‌కో చమురు కేంద్రాలపై హౌతీ తిరుగుబాటుదారుల దాడులు భౌగోళిక ఉద్రిక్తతలు ఇంకా కొనసాగుతున్నట్లు సూచిస్తున్నాయని పేర్కొంటున్నారు. హర్మూజ్ జలసంధి మీదుగా రవాణా కూడా ఇంకా పూర్తిగా సాధారణ స్థితికి రాలేదని గుర్తుచేస్తున్నారు.

## సంపాదకీయం

# అణు ఒప్పందం.. షరతులు!

జూలై 22న అమెరికా ఇంధన మంత్రి క్రిస్ రైట్, సౌదీ ఇంధన మంత్రి ప్రిన్స్ అబ్దుల్ అజీజ్ బిన్ సల్మాన్ మధ్య జరిగిన పౌర అణు సహకార ఒప్పందం, పశ్చిమాసియా రాజకీయాల్లో కొత్త మలుపునకు నాంది పలికింది. అమెరికా-సౌదీ మధ్య మూడు దశాబ్దాల కాలానికి, బిలియన్ల డాలర్ల విలువైన ఈ భాగస్వామ్యం, సౌదీ అరేబియా సొంతంగా అణురంగాన్ని నిర్మించుకునేందుకు అమెరికా కంపెనీలు తోడ్పాటునందించే విధంగా రూపొందింది. అయితే, ఈ ఒప్పందంపై సంతకాలు జరిగిన మరుసటి రోజే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ షాకింగ్ ప్రకటన చేశారు, సౌదీ అరేబియా అబ్రహామ్ అకార్డ్స్‌లో చేరితేనే డీల్ అమల్లోకి వస్తుందని. అంటే, ఇజ్రాయెల్‌తో పూర్తి దౌత్య సంబంధాలు నెలకొల్పితేనే అణు ఒప్పందం ముందుకు సాగుతుందని అర్థం. అయితే, తాజా నివేదికల ప్రకారం, ట్రంప్ పర్యటనకు ముందు అమెరికా ఈ షరతును సడలించి, ఇజ్రాయెల్ గుర్తింపు అంశాన్ని అణు చర్చలనుంచి వేరు చేసింది. ఈ పరిణామాల నేపథ్యంలో, ఒప్పందం వెనుక ఉన్న వ్యూహాత్మక ప్రయోజనాలు, ఇరాన్‌పై దాని ప్రభావం, పాలస్తీనా సమస్యపై పడే నీడలను లోతుగా విశ్లేషించాల్సిన అవసరం ఉంది.

ఈ ఒప్పందంలో అత్యంత కీలకమైన అంశం -యురేనియం శుద్ధీకరణ హక్కు. 2009లో యూఏఈతో అమెరికా కుదుర్చుకున్న ఒప్పందంలో, అబుదాబి తన బరాకా ప్లాంట్ ప్రారంభానికి ముందు యురేనియం శుద్ధీకరణ లేదా ఇంధనం రీప్రాసెసింగ్ చేయబోమని అంగీకరించింది. అణు వ్యాప్తి నిరోధక నిపుణులు దీన్ని "గోల్డ్ స్టాండర్డ్"గా కీర్తించారు. అయితే సౌదీ ఒప్పందంలో అలాంటి కట్టుబాటు లేకపోవడం గమనార్హం. ప్రస్తుతానికి సౌదీ అరేబియా అణు ఇంధనాన్ని దిగుమతి చేసుకుంటున్నప్పటికీ, స్థానికంగా శుద్ధీకరణ చేపట్టే అవకాశంపై రెండేళ్ల సంయుక్త అధ్యయనం చేపట్టాలని ఒప్పందం ప్రతిపాదిస్తోంది. ఆ అధ్యయనం సానుకూలంగా వస్తే, అమెరికా కంపెనీలే సౌదీలో శుద్ధీకరణ కేంద్రాన్ని నిర్మించి నిర్వహిస్తాయి. అంతేకాక, అంతర్జాతీయ అణుశక్తి సంస్థ తనిఖీలకు వీలు కల్పించే "అదనపు ప్రోటోకాల్"ను సైతం సౌదీ అంగీకరించాల్సిన అవసరం లేదు. ఈ రెండు అంశాలూ అణు వ్యాప్తి నిరోధానికి సంబంధించి తీవ్రమైన ఆందోళనలను రేకెత్తిస్తున్నాయి. ఇరాన్‌తో యుద్ధం సాగుతున్న తరుణంలో, ఇరాన్ ప్రత్యర్థి అయిన సౌదీ అరేబియాకు ఇలాంటి వెసులుబాటు ఇవ్వడం, ప్రాంతీయంగా అణు పోటీని మరింత తీవ్రతరం చేసే ప్రమాదముంది. మహమ్మద్ బిన్ సల్మాన్ గతంలోనే స్పష్టం చేసినట్లు, ఇరాన్ బాంబు తయారు చేస్తే తామూ చేస్తామన్న అంశంతో.. ఈ ఒప్పందం ద్వారా వచ్చే సాంకేతిక సామర్థ్యం ఆయుధీకరణకు దారితీసే అవకాశాన్ని కొట్టిపారేయలేం.

రెండో కీలక కోణం -అబ్రహామ్ అకార్డ్స్ షరతు. ఒప్పందం ప్రకటించినప్పుడు దీని ప్రస్తావన లేకున్నా.. మరుసటి రోజే ట్రంప్ దీన్ని జోడించడం గందరగోళానికి దారితీసింది. సౌదీ అరేబియా చాలాకాలంగా, "1967 సరిహద్దుల ఆధారంగా, తూర్పు జెరూసలేంను రాజధానిగా చేసుకున్న స్వతంత్ర పాలస్తీనా రాజ్యం" ఏర్పాటుకు స్పష్టమైన మార్గం ఉంటేనే ఇజ్రాయెల్‌తో సంబంధాలు నెలకొల్పుతామని చెబుతోంది. గాజాపై ఇజ్రాయెల్ సైనిక నియంత్రణ, వెస్ట్ బ్యాంక్‌లో స్థిరనివాసుల ఆక్రమణలు కొనసాగుతున్న నేపథ్యంలో, పాలస్తీనా రాజ్య అవకాశాలు చారిత్రక కనిష్ఠ స్థాయిలో ఉన్నాయి. ఈ పరిస్థితుల్లో సౌదీ అరేబియా ఇజ్రాయెల్‌తో సంబంధాలు నెలకొల్పడం రాజకీయంగా అత్యంత సున్నితమైన నిర్ణయం. అయితే, ట్రంప్ పర్యటనకు ముందు వచ్చిన తాజా నివేదికల ప్రకారం, అమెరికా ఈ షరతును సడలించి, పౌర అణు చర్చలను ఇజ్రాయెల్ గుర్తింపు అంశం నుంచి వేరు చేసినట్లు తెలుస్తోంది. ఇది నిజమైతే, బైడెన్ హయాంలో అనుసరించిన విధానానికి పూర్తి భిన్నమైన మలుపు అవుతుంది. అప్పట్లో అణు సహకారం, ఇజ్రాయెల్ గుర్తింపు, రక్షణ ఒప్పందం మూడూ ఒకే ప్యాకేజీలో భాగంగా ఉండేవి. ఈ మార్పు వెనుక, సౌదీని దీర్ఘకాలిక భాగస్వామిగా నిలుపుకోవాలనే అమెరికా ఆతృత కనిపిస్తోంది. ముఖ్యంగా హౌతీలు, ఇరాన్‌నుంచి క్షిపణి, డ్రోన్ దాడులు ఎదుర్కొంటున్న సౌదీకి భరోసా ఇవ్వాల్సిన అవసరం అమెరికాకు ఉంది.

మూడో కోణం -ఈ ఒప్పందం వెనుక ఉన్న ఆర్థిక, వ్యూహాత్మక ప్రయోజనాలు. మహమ్మద్ బిన్ సల్మాన్ ప్రతిపాదించిన "విజన్ 2030" ప్రణాళికలో భాగంగా, చమురుపై ఆధారపడటాన్ని తగ్గించుకుని, పర్యాటకం, భారీ ప్రాజెక్టులు, కృత్రిమ మేధ డేటా సెంటర్ల నిర్మాణంపై సౌదీ దృష్టి సారించింది. ఇందుకు భారీ విద్యుత్ అవసరమున్న నేపథ్యంలో, యురేనియం నిల్వలు పుష్కలంగా ఉన్న సౌదీ అరేబియా అణు విద్యుత్‌ను ప్రత్యామ్నాయంగా చూస్తోంది. అమెరికా-ఇరాన్ యుద్ధం, హోర్ముజ్ జలసంధి మూసివేత చమురు ఎగుమతులను దెబ్బతీసిన నేపథ్యంలో, చమురుపై ఆధారపడటాన్ని తగ్గించుకోవాల్సిన అవసరాన్ని రియాద్ మరింత గట్టిగా గుర్తించింది. మరోవైపు, ఈ ఒప్పందం అమెరికా అణు పరిశ్రమకు భారీ వ్యాపార అవకాశాన్ని కల్పిస్తుంది. సౌదీ కొత్తగా నిర్మించే అణు మౌలిక సదుపాయాల్లో అమెరికా కంపెనీలకు ప్రాధాన్యత లభిస్తుంది.

అమెరికా-సౌదీ అణు ఒప్పందం, పశ్చిమాసియా భౌగోళిక-రాజకీయ సమీకరణాలను సమూలంగా మార్చే సామర్థ్యం ఉన్న అంశం. ఒకవైపు ఇరాన్‌తో యుద్ధం సాగుతూ, ఆ దేశ అణు కార్యక్రమంపై ఆందోళనలు వ్యక్తమవుతున్న తరుణంలో, ప్రాంతీయ ప్రత్యర్థి అయిన సౌదీ అరేబియాకు అణు సాంకేతికత అందించడం, భవిష్యత్తులో ప్రాంతీయ అణు పోటీకి బీజం వేసే ప్రమాదం ఉంది. ఇది స్వల్పకాలంలో సౌదీ-అమెరికా బంధాన్ని బలపరిచినా, దీర్ఘకాలంలో పాలస్తీనా ప్రజల ఆకాంక్షలను, ప్రాంతీయ స్థిరత్వాన్ని దెబ్బతీసే అవకాశం ఉంది.

అమెరికా కాంగ్రెస్ ఆమోదం, సౌదీ అంతిమ నిర్ణయం వంటి కీలక దశలు ఇంకా ముందుండగా, ఈ ఒప్పందం పూర్తి రూపు ఎలా ఉంటుందో వేచి చూడాల్సిందే. అయితే ఒక విషయం స్పష్టం -అణు వ్యాప్తి నిరోధక ప్రమాణాలను రాజీ పడకుండా కాపాడుకోవడం, ప్రాంతీయ శాంతిని పణంగా పెట్టకుండా వ్యూహాత్మక భాగస్వామ్యాలను నిర్మించుకోవడం అంతర్జాతీయ సమాజం ముందున్న అతిపెద్ద సవాలు. అమెరికా తన స్వల్పకాలిక వాణిజ్య, రాజకీయ ప్రయోజనాల కోసం దీర్ఘకాలిక ప్రాంతీయ భద్రతను పణంగా పెట్టకుండా జాగ్రత్త వహించాల్సిన బాధ్యత ఎంతైనా ఉంది. లేకుంటే, నేటి భాగస్వామ్య ఒప్పందాలు, రేపటి అణు పోటీకి నాంది కావచ్చు.

## పనికొచ్చే పలుకు



# అదే కదా.. జీవన వేదం

జీవితమనే పరుగు పందెంలో అందరికీ ఒకే స్టార్టింగ్ పిస్టల్ మోగినా, అందరూ ఒకే సమయంలో గమ్యం చేరుకోరు. కొందరు ముందుగా పరిగెడతారు, కొందరు నెమ్మదిగా నడుస్తారు, కొందరు మధ్యలో ఆగి మళ్ళీ లేస్తారు. అయినా మనం చేసే పొరపాటు ఒక్కటే -పక్కన పరిగెడుతున్న వారితో మనల్ని మనం పోల్చుకుని, మన సొంత అడుగులను అనుమానించడం!

వెదురు మొక్క నాటిన తర్వాత మొదటి నాలుగు సంవత్సరాలు నేలపైన కనీసం అంగుళమైనా పెరగదు. కానీ ఐదో ఏట ఏకంగా 27 మీటర్లు ఎదుగుతుంది! ఎందుకంటే అది భూమిలోపల వేళ్ళు పరుచుకుంటూ పునాది వేసుకుంటుంది. మనిషి ఎదుగుదల కూడా ఇంతే. కెఎఫ్‌సీ వ్యవస్థాపకుడు కల్నల్ శాండర్స్ 62 ఏళ్ళకు వ్యాపారం ప్రారంభించారు. చర్చిల్ 62కే ప్రధానమంత్రి అయ్యారు. ఆలస్యంగా విరిసిన పువ్వు సువాసన తక్కువేమీ కాదు! ప్రతి ఒక్కరి జీవిత గమనం వేర్వేరు సమయాల్లో జరుగుతుంది. ఎవరి వేగం వారిదేనని నమ్మాలి. పుట్టినప్పటినుంచి మనం ఒక అదృశ్య పరీక్షలో ఉంటాం. తల్లిదండ్రులకు మెప్పు, సమాజానికి మెప్పు, సోషల్ మీడియాకు మెప్పు. ఈ మెప్పు వ్యాపారంలో మన అసలు ముఖాన్నే మర్చిపోతాం. కృత్రిమమైన ప్రదర్శన ఒక బండ రాయి లాంటిది. మోయడానికి భారంగా ఉంటుంది, దించడానికి భయంగా ఉంటుంది. సహజమైన సరళత అందులో ఎంతో శక్తివంతమైనది. మీరు మీలా ఉండటమే మీ అసలైన పరిచయం.

ప్రపంచంలో అత్యంత కష్టమైన పని మనలా మనం ఉండటం! మన పరిమితులను, మన నిశ్శబ్దాన్ని, మన సందేహాలను ఎలాంటి అపరాధ భావన లేకుండా అంగీకరించడం మహా సాహసం. "నేను ఇంట్రోవర్ట్‌ని" అని సిగ్గుపడాల్సిన అవసరం లేదు. "నాకు ఇంకా చాలా నేర్చుకోవాలి" అని బాధపడాల్సిన అవసరం లేదు. లోపాలతో సహా మిమ్మల్ని మీరు ప్రేమించడమే నిజమైన స్వీయ గుర్తింపు. దీనికి ఎంతో నిబద్ధత, ధైర్యం అవసరం. ఇది చెప్పడానికి సులభం, జీవించడానికి మాత్రం మహా సాహసం కావాలి.

సోషల్ మీడియాలో అందరూ హైలైట్ రీల్ చూపిస్తారు. విజయాలు, పండుగలు, ప్రయాణాలు. వెనుక ఉన్న కన్నీళ్ళు కనిపించవు. మనం మాత్రం మన బ్లూపర్స్ రీల్‌ను వారి హైలైట్ రీల్‌తో పోల్చుకుని నిరాశపడతాం. ఇది ఎంత అన్యాయమైన పోలిక! ఒకరి జీవిత నేపథ్యం, అవకాశాలు, సవాళ్ళు అన్నీ భిన్నంగా ఉంటాయి. పక్కవారి టైమ్‌లైన్‌తో మన జీవితాన్ని కొలవడం సహేతుకం కాదు! నిన్నటి మీకంటే ఈరోజు మీరు కొంచెమైనా మెరుగైతే చాలు. అదే నిజమైన పురోగతి!

సృజనాత్మకతకు స్వేచ్ఛ కావాలి

1929లో వర్జీనియా వుల్ఫ్ "ఎ రూమ్ ఆఫ్ వన్స్ ఓన్"లో రాశారు -ఒక మహిళకు రాయాలంటే తనకంటూ ఒక గది కావాలి, సొంత ఆదాయం కావాలి అని. ఇది కేవలం స్త్రీవాద వాదన మాత్రమే కాదు.. ప్రతి సృజనాత్మక వ్యక్తికీ వర్తించే శాశ్వత సత్యం. మీ కళ వికసించాలంటే, మీ ఆలోచనలు పూయాలంటే ఇతరుల అభిప్రాయాల భయం నుండి, సమాజపు అంచనాల ఒత్తిడి నుండి విముక్తి కావాలి. ఆత్మవిశ్వాసం అంటే "నేను అందరికంటే గొప్పవాడిని" అని కాదు.. "నా సృజనకు ప్రపంచం ముందు నిలబడే హక్కుంది" అని నమ్మడం. జీవితమనే ప్రయాణంలో మీరు ఏ స్టేషన్‌లో ఉన్నారనేది కాదు ముఖ్యం. మీరు మీ సొంత రైలులో ప్రయాణిస్తున్నారా అనేది ముఖ్యం! పోలికలు వదలండి, మెప్పు వ్యాపారం మానండి, మీ వేగంలో నడవండి. ఎదుగుదల ఒక్కరోజులో రాదు, కానీ ప్రతిరోజూ మీలో ఒక విత్తనం మొలకెత్తుతుంది -ఆ మొలకను నమ్మండి. అదే మీ జీవన వేదం!

# బడిబయటే ఉంటున్న బాల్యం!

**దేశంలో ప్రత్యేక అవసరాలు గల పిల్లల విద్యావకాశాలపై కేంద్ర విద్యాశాఖ విడుదల చేసిన యుడైస్ ప్లస్ 2025-26 నివేదిక కలవరపెట్టే వాస్తవాలను వెలుగులోకి తెచ్చింది. దేశవ్యాప్తంగా బడుల్లో నమోదైన ఇలాంటి పిల్లల సంఖ్య 21.66 లక్షలు మాత్రమేనని, వాస్తవ జనాభాలో 30 శాతం కూడా లేదని స్పష్టం చేసింది. ప్రాథమికస్థాయి నుంచి ఉన్నత మాధ్యమిక స్థాయికి వెళ్లేసరికి నమోదు గణనీయంగా పడిపోతుండగా, 40 శాతానికి పైగా బడుల్లో వీరికి అవసరమైన కనీస సదుపాయాలు కూడా లేకపోవడం గమనార్హం.**



దేశంలో ప్రత్యేక అవసరాలు గల పిల్లల (చిల్డ్రన్ విత్ స్పెషల్ నీడ్స్ -సీడబ్ల్యూఎస్‌ఎన్) విద్యావకాశాలపై కేంద్ర విద్యాశాఖ విడుదల చేసిన యూనిఫైడ్ డిస్ట్రిక్ట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ ఫర్ ఎడ్యుకేషన్ (యుడైస్) 2025-26 నివేదిక తీవ్ర ఆందోళన కలిగించే వాస్తవాలను వెలుగులోకి తెచ్చింది. పాఠశాలల్లో నమోదైన ప్రత్యేక అవసరాల పిల్లల సంఖ్య గత ఎనిమిదేళ్లుగా, వారిని పాఠశాలల్లో చేర్పించేందుకు అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నప్పటికీ, దాదాపు యథాతథంగానే కొనసాగుతోంది. తాజా గణాంకాల ప్రకారం, పాఠశాలల్లో 21.66 లక్షల మంది సీడబ్ల్యూఎస్‌ఎన్ నమోదయ్యారు. ఈ సంఖ్య ఏళ్ల తరబడి దాదాపు స్థిరంగానే ఉంది. మొత్తం పాఠశాలల్లో నమోదైన పిల్లల సంఖ్య కూడా అంతే స్థిరంగా ఉందని వాదించవచ్చు గానీ, నిజంగా ముఖ్యమైన ప్రశ్న ఏమిటంటే -దేశంలోని ప్రత్యేక అవసరాలు గల పిల్లలందరూ పాఠశాలల్లో చేరుతున్నారా? అన్నదే. 2011 జనాభా లెక్కల ప్రకారం, తొమ్మిదేళ్లలోపు వయసున్న వికలాంగ పిల్లల సంఖ్య 32.5 లక్షలు. 10-19 సంవత్సరాల వయసున్న వికలాంగుల సంఖ్యను కూడా కలిపితే, ఈ సంఖ్య 78.7 లక్షలకు చేరుతుంది. అంటే, 2025-26లో పాఠశాలల్లో నమోదైన సీడబ్ల్యూఎస్‌ఎన్ సంఖ్య, 2011 జనాభా లెక్కల ప్రకారం ఉన్న సంఖ్యలో 30 శాతం కూడా లేదు. పైగా, గత పదిహేనేళ్లలో ఈ సంఖ్య మరింత పెరిగి ఉంటుందని వేరే చెప్పనవసరం లేదు. ఇటీవలి సంవత్సరాల్లో ప్రభుత్వం జనాభా లెక్కలు లేదా వికలాంగ పిల్లల అంచనాలను విడుదల చేయకపోవడంతో, జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే (ఎన్‌ఎఫ్‌హెచ్‌ఎస్-5) డేటాను, జనాభా అంచనాలపై సాంకేతిక బృందం నివేదికలోని గణాంకాలను ఉపయోగించి అంచనా వేసినప్పుడు, 2018-19 నుంచి 2025-26 మధ్య దేశంలో సీడబ్ల్యూఎస్‌ఎన్ సంఖ్య 92.3 లక్షలనుంచి 98.8 లక్షలకు పెరిగి ఉండవచ్చని తేలింది. ఈ అంచనాలను పాఠశాలల్లో నమోదైన సీడబ్ల్యూఎస్‌ఎన్ సంఖ్యతో పోల్చి చూస్తే, కేవలం 22 శాతం పిల్లలు మాత్రమే పాఠశాలల్లో చేరినట్లు స్పష్టమవుతోంది. ఈ అంచనా కూడా ఒక సంప్రదాయవాద అంచనానే -ఎందుకంటే జనాభా అంచనాలను 5-14 సంవత్సరాల వయసు గల పిల్లలకు మాత్రమే లెక్కించగలిగారు. కానీ దీనిని ప్రాథమిక, ఉన్నత ప్రాథమిక, మాధ్యమిక, ఉన్నత మాధ్యమిక దశల్లో నమోదైన మొత్తం సీడబ్ల్యూఎస్‌ఎన్ సంఖ్యతో పోల్చారు. ఇందులో 14 సంవత్సరాల కంటే ఒకటి రెండేళ్లు పెద్దవారైన పిల్లలు కూడా ఉంటారు.

విద్యా దశలు మారేకొద్దీ సీడబ్ల్యూఎస్‌ఎన్ సంఖ్య గణనీయంగా తగ్గిపోతుండటం మరో ఆందోళనకర అంశం. మొత్తం విద్యార్థుల సంఖ్యతో పోలిస్తే, ప్రత్యేక అవసరాలు గల పిల్లల్లో ఈ తగ్గుదల మరింత ఎక్కువగా కనిపిస్తోంది. ప్రాథమిక పాఠశాలలో చేరిన సీడబ్ల్యూఎస్‌ఎన్‌లో దాదాపు 75 శాతం మాత్రమే ఉన్నత ప్రాథమిక దశకు చేరుకుంటున్నారు. ఉన్నత ప్రాథమిక నుంచి మాధ్యమిక దశకు వెళ్లేసరికి ఈ సంఖ్య 48 శాతానికి, మాధ్యమిక నుంచి ఉన్నత మాధ్యమిక దశకు వెళ్లేసరికి 46 శాతానికి పడిపోతోంది. మొత్తం విద్యార్థుల విషయంలో ఈ నిష్పత్తులు ఇంతకంటే మెరుగ్గా ఉండటం గమనార్హం. లింగ నిష్పత్తి విషయంలో కూడా పరిస్థితి ఆందోళనకరంగానే కొనసాగుతోంది. స్వల్ప హెచ్చుతగ్గులు మినహా, ప్రతి వందమంది నమోదైన సీడబ్ల్యూఎస్‌ఎన్‌లో కేవలం 43మంది మాత్రమే బాలికలు. అయితే, ప్రత్యేక అవసరాలు గల బాలికలు బడి మానేసే రేటు బాలుర కంటే తక్కువగా ఉండటం ఒక సానుకూల అంశం. ఉదాహరణకు, ఉన్నత ప్రాథమిక దశలో ఉన్న ప్రత్యేక అవసరాల బాలికల సంఖ్య, ప్రాథమిక దశలో ఉన్న వారి సంఖ్యలో దాదాపు 80 శాతంగా ఉంది. ఇదే యుడైస్ 2025-26 నివేదిక మరో కీలక అంశాన్ని కూడా ఎత్తిచూపింది. దేశంలోని 40 శాతానికి పైగా పాఠశాలల్లో ప్రత్యేక అవసరాల పిల్లలకు అవసరమైన సదుపాయాలు లేవు. హ్యాండ్‌రెయిల్స్‌తో కూడిన ర్యాంపులు కేవలం 58.2 శాతం పాఠశాలల్లో మాత్రమే ఉన్నాయి. గ్రంథాలయాలు 90.5 శాతం పాఠశాలల్లో ఉన్నప్పటికీ, మౌలిక సదుపాయాల కొరత, పాఠశాలల్లో చేరిక తక్కువగా ఉండటానికి ఒక ప్రధాన కారణంగా కనిపిస్తోంది.

రాజకీయ ప్రాతినిధ్య వేదిక అయిన 'పాలిటిక్స్ అండ్ డిజెబిలిటీ ఫోరమ్' వ్యవస్థాపకుడు, న్యాయవాది శశాంక్ పాండే ప్రకారం, ఈ గణాంకాల్లో అండర్ రిపోర్టింగ్ అవకాశాన్ని కూడా కొట్టిపారేయలేమని అభిప్రాయపడ్డారు. వికలాంగుల హక్కుల చట్టం (ఆర్‌పీడబ్ల్యూడీ), 2016 ప్రకారం ఇప్పుడు గుర్తించిన 21 రకాల వైకల్యాల వర్గీకరణతో యుడైస్ నివేదికల కోసం డేటా అందించే పాఠశాలలు అప్‌డేట్ కాకపోవడం వల్ల, ఇప్పటికీ 2011 జనాభా లెక్కల్లో ఇచ్చిన ఎనిమిది వర్గాల ఆధారంగానే విద్యార్థులను వర్గీకరిస్తున్నారని ఆయన తెలిపారు. ఇది గణాంకాల విశ్వసనీయతపైనే ప్రశ్నలు లేవనెత్తుతోంది. వాస్తవానికి, జాతీయ విద్యా విధానం (ఎన్‌ఈపీ) 2020, వికలాంగుల హక్కుల చట్టం రెండూ అందరికీ సమాన విద్యావకాశాలను ప్రధాన లక్ష్యంగా నిర్దేశించుకున్నాయి. అయితే క్షేత్రస్థాయిలో అమలు మాత్రం ఆశించిన స్థాయిలో లేదని ఈ గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. కేవలం నమోదు సంఖ్యలను పెంచడం మాత్రమే సరిపోదు. ఖచ్చితమైన గుర్తింపు విధానాలు, శిక్షణ పొందిన ప్రత్యేక ఉపాధ్యాయుల నియామకం, అన్ని పాఠశాలల్లో ప్రాప్యత సదుపాయాల కల్పన, ఉన్నత తరగతులకు వెళ్లే కొద్దీ డ్రాపౌట్లను నివారించే ప్రత్యేక వ్యూహాలు అవసరం. ప్రత్యేక అవసరాలు గల ప్రతి బిడ్డ విద్యాహక్కును పొందేలా చూడటం కేవలం గణాంకాల సమస్య కాదు, అది సమ్మిళిత సమాజ నిర్మాణానికి పునాది. ఈ దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో, జవాబుదారీతనంతో ముందుకు సాగాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ■



మన జీవితంలో లభించే విజయం పూర్తిగా మన ఆలోచనల నాణ్యతపైనే ఆధారపడి ఉంటుంది. నిస్వార్థ, ప్రశాంతమైన ఆలోచనలుంటే.. మనకు తెలియకుండానే మంచి అవకాశాలు, శుభపరిణామాలు మనల్ని వెతుక్కుంటూ వస్తాయి. స్వార్థపూరిత, క్రోధ, కపట ఆలోచనలతో ఉంటే.. మనమే స్వయంగా దురదృష్టాన్ని కొనితెచ్చుకున్న వాళ్లమవుతాం. కాబట్టి, మనసును అదుపులో ఉంచుకొని ఎప్పుడూ ఉన్నతమైన ఆలోచనలనే పెంపొందించుకుందాం. ఆలోచనలే మన విధిని లిఖించే అదృశ్య చేతులు. మంచి ఆలోచనలతో మంచి జీవితాన్ని నిర్మించుకుందాం.

-మహాదేవ

## వింతల్లో వింతలు

# లెగో.. పరుగో..






లెగో కంపెనీ, దాదాపు 3,27,906 లెగో ఎలిమెంట్స్‌తో నిజమైన కారు బాడీని నిర్మించింది. అది గంటకు 111 కి.మీ వేగాన్ని అందుకుని ప్రపంచ రికార్డు సాధించింది. అంతకుముందు రికార్డు కేవలం 50 కి.మీ. అంటే ఈ కారు దాన్ని రెట్టింపుకంటే ఎక్కువగా అధిగమించింది! లెగో బిల్డర్ల బృందం ఈ అద్భుతమైన కారును తయారుచేయడానికి ఏకంగా 9,400 గంటలు శ్రమించింది. కారు మొత్తం బరువు 1,800 కిలోలు. అందులో 400 కిలోలు మాత్రమే లెగో ప్లాస్టిక్ పీసులు. లోపల మెటల్ చాసిస్, సస్పెన్షన్ సిస్టమ్, ఎలక్ట్రిక్ మోటారు అమర్చారు. హిల్‌క్లైంబ్ సర్క్యూట్‌లో Koenigsegg టెస్ట్ డ్రైవర్ Markus Lundh ఈ కారును నడిపి రికార్డు నిరూపించాడు. లెగో అంటే పిల్లల బొమ్మ అని అనుకున్నవారికి ఇది సరైన జవాబు!

# అదరగొడుతున్న యువ బాక్సర్లు..

# క్వార్టర్ ఫైనల్లో అంకుశ్, సచిన్!

కామన్వెల్త్ క్రీడల్లో భారత బాక్సర్లు చెలరేగుతున్నారు. సూపర్ పంచ్‌లతో ప్రత్యర్థులను ఓడిస్తున్న అంకుశ్(సూఅనెబంప్త్ర), సచిన్ సివాచ్(ఞఖఝెప్త్రఱఅ సాఱఋఝెప్త్ర)లు పతక వేటలో దూసుకెళ్తున్నారు. పురుషుల 80 కిలోల విభాగంలో అంకుశ్ క్వార్టర్ ఫైనల్ చేరగా.. 60 కిలోల ఇంగ్లండ్ బాక్సర్‌ను చిత్తు చేసిన సచిన్ సైతం క్వార్టర్స్ బెర్తు సాధించాడు. దాంతో, వీరిద్దరూ మరో బౌట్ గెలిచారంటే కనీసం కాంస్యం సొంతమవుతుంది.అయితే.. వీరు మాత్రం పసిడి పతకమే తమ లక్ష్యమంటున్నారు. గ్లాస్గో వేదికగా జరుగుతున్న కామన్వెల్త్ క్రీడల్లో భారత బాక్సర్లు అద్భుతంగా రాణిస్తున్నారు. 60 కిలోల విభాగంలో సచిన్ సివాచ్, 80 కిలోల విభాగంలో అంకుశ్‌లు క్వార్టర్ ఫైనల్లో అడుగు పెట్టారు. సోమవారం జరిగిన 16వ రౌండ్ ఇంగ్లండ్ బాక్సర్ విలియం హెవిట్‌ను సచిన్ చిత్తు చేశాడు. ప్రత్యర్థిపై పంచ్‌లతో విరుచుకుపడిన సచిన్ స్వర్ణం గెలవడమే తన లక్ష్యం అంటున్నాడు. 'కోచ్ మాటలు విన్న తర్వాత నేను పుంజుకున్నాను. నా లక్ష్యం పతకం గెలవడమే. అది కూడా గోల్డ్ మెడల్. టోర్నీ ఆరంభం నుంచి నేను పసిడి కోసమే పోరాడుతున్నా. తొలి రెండు మ్యాచ్‌లు కష్టంగా గట్టెక్కాను. తదుపరి బౌట్‌లకు నేను పక్కాగా సిద్ధమవుతా' అని సచిన్ మీడియాతో వెల్లడించాడు.








**ఏకపక్ష పోరులో**

మరో పదహారో రౌండ్ మ్యాచ్‌లో హర్యానాకు చెందిన అంకుశ్ ధాటికి జలాన్ జాన్(అంటిగ్వా) చేతులెత్తేశాడు. 80 కిలోల విభాగంలో పోటీపడిన అంకుశ్ ఆరంభం నుంచి జలాన్‌పై పంచ్‌ల వర్షం కురిపించాడు. దాంతో, భారత బాక్సర్ 5-0తో గెలుపొందాడు. ఏకపక్ష పోరులో సూపర్ విక్టరీ కొట్టిన ఈ పొడగరి బాక్సర్ అలవోకగా క్వార్టర్స్‌కు దూసుకెళ్లాడు. సెమీస్ చేరితో చాలు అంకుశ్ దేశానికి కనీసం కాంస్యం అందించే అవకాశముంది.

## పట్టువదలని జ్ఞానేశ్వరి..

## వెయిట్‌లిఫ్టింగ్‌లో రజతంతో మురిసిందిలా..!



కామన్వెల్త్ క్రీడల్లో భారత వెయిట్‌లిఫ్టర్ వెయిట్‌లిఫ్టర్లు పతకాల పంట పండిస్తున్నారు. ఇప్పటికే మీరాబాయి చాను, రిషికాంత సింగ్, రాజా ముత్తుపాండీలు మెడల్స్ సాధించగా.. జ్ఞానేశ్వరీ యాదవ్ దేశానికి వెండి పతకం అందించింది. 53 కిలోల విభాగంలో జ్ఞానేశ్వరి ఈ మెడల్ సాధించింది. సోమవారం హోరాహోరీగా జరిగిన ఫైనల్లో నైజీరియా లిఫ్టర్‌కు దాదాపు సరిసమానంగా బరువులెత్తిన ఆమె రెండో స్థానంతో సరిపెట్టుకుంది. గ్లాస్గోలో భారత వెయిట్‌లిఫ్టర్లు అద్భుత ప్రదర్శనతో పతకాలు కొల్లగొడుతున్నారు. ఇప్పటికే ఈ విభాగంలో మూడు మెడల్స్ రాగా.. సోమవారం జ్ఞానేశ్వరీ యాదవ్ వెండి వెలుగులు విరజిమ్మింది. 53 కిలోల కేటగిరీలో పోటీపడిన తను.. తొలి ప్రయత్నంలో జ్ఞానేశ్వరి యాదవ్ 82 కిలోలు ఎత్తింది. మూడో ప్రయత్నంలో 85, మూడోసారి 88 కిలోలతో రికార్డు నెలకొల్పింది. అయితే.. కాసేపటికే నైజీరియా లిఫ్టర్ ఒనొమె ఒమొలోలా దిదిహ్ ఏకంగా 90 కిలోలు ఎత్తి ఆధిక్యంలో నిలిచింది. స్నాచ్ విభాగంలో రెండో స్థానంలో నిలిచిన భారత లిఫ్టర్.. పసిడికి గట్టిపోటీనిచ్చింది. అనంతరం కీలకమైన జెర్క్ అండ్ స్నాచ్ విభాగంలో ఆమె 103 కిలోలు లిఫ్ట్ చేసింది. ప్రత్యర్థి ఒనొమె కూడా 105 కిలోలు ఎత్తడంతో పోటీ రసవత్తరంగా మారింది. ఇక రెండోసారి జ్ఞానేశ్వరి 107 కిలోలు ఎత్తింది. చివరి అటెంప్ట్‌లో ఇద్దరూ 111 కిలోలతో అందర్నీ ఆశ్చర్యపరిచారు. మొత్తంగా 199 కిలోల బరువులుఎత్తిన జ్ఞానేశ్వరి రెండో స్థానంలో నిలిచి రజతంతో యావత్ దేశం గర్వపడేలా చేసింది.

## స్పోర్ట్స్

### జింబాబ్వే పర్యటనలో కోచ్‌గా లక్ష్మణ్ హిట్..

### గంభీర్‌పై వేటు తప్పదా..!




ఐర్లాండ్, ఇంగ్లండ్ చేతిలో వైట్‌వాష్ అనంతరం భారత జట్టు గాడీలో పడేనా? అనే ప్రశ్నలకు జింబాబ్వే పర్యటనతో జవాబు దొరికింది. వరసగా రెండు సిరీస్‌లో కోల్పోయిన బాధను దిగమింగుతూ శ్రేయాస్ అయ్యర్ సేన.. ఆఫ్రికా జట్టును క్లీన్‌స్వీప్ చేసింది. వారం క్రితం చేజారిన నంబర్ 1 ర్యాంకును కైవసం చేసుకుంది టీమిండియా. అలాఅనీ ఈ క్రెడిట్ అంతా హెడ్‌కోచ్ గౌతం గంభీర్‌ది కాదు. అప్పుడప్పుడు టీ20 జట్టుకు కోచ్‌గా వ్యవహరించే వీవీఎస్ లక్ష్మణ్ హయాంలో అయ్యర్ సేన సిరీస్‌ను 3-0తో గెలిచింది. దాంతో.. ఈ ఫార్మాట్‌లో లక్ష్మణ్‌ను కోచ్‌గా కొనసాగిస్తారా? అనే చర్చ మొదలైంది.

టీ20 ప్రపంచకప్ ఛాంపియన్‌గా ఐర్లాండ్, ఇంగ్లండ్ పర్యటనలో భారత జట్టుకు వైట్‌వాష్ అవమానం ఎదురైంది. హెడ్‌కోచ్ గౌతం గంభీర్ మార్గనిర్దేశం చేసినా కుర్రాళ్లతో నిండిన జట్టు పరిస్థితులను అర్థం చేసుకోలేక.. నిలకడను ప్రదర్శించలేక సిరీస్‌లు కోల్పోయింది. ఫలితంగా.. గౌతీని టీ20 కోచ్‌గా తప్పించాలని, మళ్లీ సూర్యకుమార్ యాదవ్‌కే పగ్గాలు అప్పగించాలని డిమాండ్లు వచ్చాయి. అయితే.. వారంలోనే పరిస్థితి మారిపోయింది. వరసగా రెండు సిరీస్‌లు, నంబర్ 1 ర్యాంక్ కోల్పోయిన టీమిండియా మూడు మ్యాచుల సిరీస్‌లో 3-0తో జింబాబ్వేను చిత్తు చేసింది. కెప్టెన్ అయ్యరే అయినప్పటికీ కోచ్ మాత్రం వీవీఎస్ లక్ష్మణ్. మూడో టీ20లో జింబాబ్వేపై 35 పరుగుల విజయం అనంతరం కెప్టెన్ అయ్యర్ డ్రెస్సింగ్ రూమ్‌లో లక్ష్మణ్‌పై ప్రశంసలు కురిపించాడు. 'మేము ఏ పొరపాట్లు చేయలేదు. క్యాచ్‌లు వదలేయడం చాలా వరకూ తగ్గింది. సిరీస్ క్లీన్‌స్వీప్ చేయడంలో సహాయక సిబ్బందితో కలిపి జట్టులోని ప్రతిఒక్కరూ ఎంతో కృషి చేశారు. మమ్మల్ని ఎంతగానో ప్రేరేపించినందుకు, మాలో స్ఫూర్తి నింపినందుకు లక్ష్మణ్ సర్‌కు ధన్యవాదాలు. మైదానంలో దిగిన ప్రతిసారి వంద శాతం పోరాడాలని మీరు చెప్పారు. అందుకు మీకు కృతజ్ఞతలు' అని అయ్యర్ పేర్కొన్నాడు. భారత టీ20 కోచ్‌గా లక్ష్మణ్ విజయవంతమవుతున్నాడు. ఇదివరకు శ్రీలంక పర్యటనలోనూ లక్ష్మణ్ జట్టును విజేతగా నిలిపాడు. దాంతో.. అతడికే టీ20 కోచింగ్ బాధ్యతలు ఇవ్వాలనే డిమాండ్లు వినిపిస్తున్నాయి. అంతేకాదు 2027 వన్డే ప్రపంచకప్‌తో హెడ్‌కోచ్‌గా గంభీర్ కాంట్రాక్ట్ ముగియనుంది. దాంతో.. తదుపరి టీమిండియా కోచ్‌గా లక్ష్మణ్‌ను నియమించాలని పలువురు అభిప్రాయపడుతున్నారు. అయితే.. ఈ మాజీ సొగసరి ఆటగాడు మాత్రం అందుకు సిద్ధంగా లేనని చెబుతున్నాడు. గౌతం గంభీర్, సీనియర్ కోచింగ్ సిబ్బంది అందుబాటులో లేనప్పుడు నేను కోచ్‌గా ఉంటానంతే అని లక్ష్మణ్ వెల్లడించాడు.

# 2027 సమ్మర్ బాక్సాఫీస్ టార్గెట్!

కొంత కాలంగా తెలుగు సినిమాలు ఇండియాన్ బాక్సాఫీస్ వద్ద ఎలాంటి రికార్డులు నమోదు చేస్తున్నాయో చెప్పాల్సిన పనిలేదు. ఒక సినిమాను మించి మరో చిత్రం భారీ వసూళ్లతో కాక పుట్టిస్తోంది. ఈనేపథ్యంలో రానున్న సమ్మర్ సీజన్ టాలీవుడ్ చరిత్రలోనే అత్యంత భారీ వ్యాపారానికి, సరికొత్త సంచలనాలకు వేదిక కాబోతోంది. పాన్-ఇండియా స్థాయిలో అగ్ర హీరోలు, దిగ్గజ దర్శకుల కలయికలో తెరకెక్కుతోన్న మోస్ట్ ఎవైటెడ్ ప్రాజెక్ట్‌లు అన్నీ ఒకే సీజన్‌లో క్యూ కట్టడం సినీ వర్గాల్లో ఉత్కంఠను రేకెత్తిస్తోంది. 2027 సమ్మర్ సీజన్ బాక్సాఫీస్ వద్ద ఏకంగా 4000 కోట్ల భారీ బిజినెస్‌ను నమోదు చేసే దిశగా అడుగులు వేస్తోంది.



కృతి శెట్టి

మహా సమ్మర్ రేసులో ముందుగా మార్చి 5న పాన్-ఇండియా రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో తెరకెక్కుతోన్న -స్పిరిట్- విడుదల కానుంది. పోలీసు నేపథ్యంలో అత్యంత పవర్‌ఫుల్ యాక్షన్ డ్రామాగా వస్తోన్న చిత్రంపై ప్రపంచవ్యాప్తంగా భారీ అంచనాలున్నాయి. మార్చి ప్రారంభంలోనే ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద సునామీ సృష్టించడం ఖాయమని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఈ క్రేజీ ప్రాజెక్ట్‌తో టాలీవుడ్ సమ్మర్ బాక్సాఫీస్ వేట అత్యంత గ్రాండ్‌గా ప్రారంభం కానుందని ధీమా వ్యక్తం చేస్తున్నారు.




అటుపై సమ్మర్ వేడిని మరింత పెంచుతూ ఏప్రిల్ 7న దర్శకధీరుడు రాజమౌళి - సూపర్ స్టార్ మహేష్ కాంబినేషన్‌లో తెరకెక్కుతోన్న గ్లోబ్-ట్రాటింగ్ యాక్షన్ అడ్వెంచర్ -వారణాసి- ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇండియన్ సినిమా చరిత్రలోనే అత్యంత భారీ బడ్జెట్ -హాలీవుడ్ స్థాయి టెక్నికల్ వాల్యూస్‌తో రూపుదిద్దుకుంటున్న చిత్రంపై గ్లోబల్ మార్కెట్‌లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ సినిమా విడుదల అనంతరం బాక్సాఫీస్ రికార్డులన్నీ తలకిందులు కావడం ఖాయమని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు.ఏకంగా 120 దేశాల్లో వారణాసి వసూళ్ల సునామీ సృష్టిస్తుందని భారీ అంచనాలున్నాయి.

ఈ ఉత్కంఠకు తోడుగాజూన్ 11న మాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ - ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో రూపొందుతున్న -డ్రాగన్- చిత్రం సమ్మర్ సీజన్‌కు అదిరిపోయే ముగింపునివ్వనుంది. -సలార్-, -కేజీఎఫ్- వంటి ఇండస్ట్రీ హిట్ సినిమాల తర్వాత ప్రశాంత్ నీల్ నుంచి వస్తున్న మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌పై భారీ అంచనాలున్నాయి. దీంతో ఈ కాంబినేషన్ బాక్సాఫీస్ వద్ద ఏ స్థాయిలో విధ్వంసం సృష్టిస్తుందో? చెప్పాల్సిన పనిలేదు.అలా మార్చి, ఏప్రిల్, జూన్ నెలల్లో వరుసగా వస్తున్న మూడు భారీ చిత్రాలు తెలుగు చిత్ర పరిశ్రమనే కాకుండా భారతీయ బాక్సాఫీస్ రికార్డుల లెక్కలన్నింటినీ మార్చేయడం ఖాయమని ట్రేడ్ అంచనా వేస్తోంది. ఒకదాని తర్వాత ఒకటిగా రానున్న సంచలన ప్రాజెక్ట్‌ల వల్ల థియేటర్లలో ఎవర్గ్రీన్ పండగ వాతావరణం నెలకొంటుంది. డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబిటర్లు ఈ సీజన్ కోసం ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.



నిధి అగర్వాల్ ఎర్రటి చీరలో మెరిసి పోయింది

PENSATTA TELUGU DAILY Printed, Published, Owned by CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 ,Publishe at D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 . And Printed at Chaitanya Vaaradhi printers, Do.No 2-99 Bharanikam, Paravada Anakapalli, Visakhapatnam- 531 021. Editor: CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 , Cell: 99853 15759, RNI. No APTEL/2023/87729, E-mail:anilchinthamneni@gmail.com